సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

# కరీంనగర్

పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

శనివారం 29 నవంబర్ 2025 13 పేజీలు

సూర్య 19వ వసంతంలోకి


## యూట్యూబ్ ఇంటర్వ్యూ

# ప్రాణగండమైంది...

- తండ్రి హత్యకు..కొడుకు ప్రతీకారం..
- దారుణ హత్యకు గురైన మాజీ నక్సలైట్

సూర్య, వేములవాడ

2లో









## స్థానిక సంస్థల ఎన్నికల్లో

# కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

- ఎస్సీ ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

సూర్య కోరుట్ల

కోరుట్ల సినారె కళాభవన్లో పట్టణ-మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తల సమావేశం జరిగింది. ఎస్సీ-ఎస్టీ సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు గాజంగి నందయ్య, కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు.మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ బలపరిచిన అభ్యర్థులను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం బడుగు-బలహీన వర్గాల అభ్యున్నతే ధ్యేయమని, 42% బీసీ రిజర్వేషన్లను అమలు చేస్తూ ఎన్నికలు నిర్వహించనున్నట్లు తెలిపారు. కోరుట్ల నియోజకవర్గానికి అధిక నిధులు తెచ్చి అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.డిసిసి అధ్యక్షుడు గాజంగి నందయ్య మాట్లాడుతూ 40 ఏళ్ల రాజకీయ జీవితం అంతా కాంగ్రెస్‌కే అంకితమైందని, పార్టీ నేతల (మిగతా 2లో)



# తల్లి మరణం తట్టుకోలేక కుమారుడు ఆత్మహత్య

సూర్య తంగళ్లపల్లి

తంగళ్ళపల్లి మండల కేంద్రంలో చెందిన మంచకట్ల లలిత (56) గురువారం ఇంటి నుంచి బయటకు వెళ్ళి తిరిగి రాకపోవడంతో కుటుంబ సభ్యులు ఆందోళన చెంది. ఉదయం మానేరు వాగులో ఆమె మృతదేహం లభ్యం కావడంతో కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు. అక్కడే ఉన్న కొడుకు అభిలాష్ (33) తల్లి మరణం తట్టుకోలేక అదే మానేరు వాగులో దూకి ఆత్మహత్య ప్రయత్నం చేసుకున్నాడు. అధికారులు వెంటనే స్పందించి ఆయనను కాపాడలేకపోయారు. సిరిసిల్లలోని 17వ బెటాలియన్లు కాని స్టేబుల్‌గా విధులను నిర్వహిస్తున్నాడు. అభిలాష్ తండ్రి దేవరాజు ఆరు సంవత్సరాల క్రితం మోరిలో పడి మృతి చెందాడు. ఇద్దరు చెల్లెలు





ఉన్నారు. తల్లి కొడుకు ఇద్దరి మృతితో తంగళ్ళపల్లి మండల కేంద్రంలో తీవ్ర విషాదం చోటుచేసుకుంది. తంగళ్ళపల్లి ఎస్సై బి ఉపేందర్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# యువకుని దారుణ హత్య..?

- తనుగులలో గుర్తు తెలియని మృతదేహం లభ్యం



సూర్య హుజురాబాద్

జమ్మికుంట మండలం తనుగుల గ్రామ శివారులో శంభునిపల్లిబి వావిలాల వెళ్లే రహదారి రోడ్డు పక్కన మూట కట్టిపడేసి మృతదేహం లభ్యమైంది. గ్రామస్తుల కథనం ప్రకారం.. జమ్మికుంట మండలం తనుగుల - శంభునిపల్లి గ్రామాల మధ్యలో పరిమళ కాలనీ దగ్గర రోడ్డు పక్కన పత్తి చెనులో రగ్గు బ్యాంక్లెట్‌లో మూట కట్టిపడి ఉంది. అందులో నుండి దుర్వాసన వస్తుండడంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. సంఘటన స్థలానికి చేరుకున్న జమ్మికుంట పోలీసులు మృతదేహంపై గాయాల ఆనవాళ్లు ఉన్నాయని హత్యచేసి పడేసినట్లు అనుమానిస్తున్నారు. మృతిని వయస్సు సుమారు 30 సంవత్సరాలు ఉంటాయని తెలిపారు. గుర్తుతెలియని మృతదేహం వివరాలు పోలీసుల విచారణలో తేలనుంది.

## గ్రామ పంచాయతీ ఎన్నికలు

# పారదర్శకంగా నిర్వహించాలి

- ఎన్నికల నిర్వహణపై అధికారులకు పూర్తి అవగాహన కలిగి ఉండాలి
- జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణను పారదర్శకంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్‌లోని ఆడిటోరియంలో జిల్లా కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి బి. సత్యప్రసాద్ ఆద్వర్యంలో ఆర్వోలకు, ఏఆర్వోలకు ఫేజ్ -2 శిక్షణ కార్య క్రమం నిర్వహించారు. ఈ ట్రైనింగ్ కార్యక్ర మాన్ని వీడియో పవర్ ప్రెజెంటేషన్ ద్వారా అవగహన కల్పిస్తూ ఎన్నికల విధుల పట్ల కలెక్టర్ దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ పంచాయతీ ఎన్నికలు పకడ్బందీగా నిర్వహించాలంటే మనకు నిబంధనలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో నామినేషన్లు చాలా ముఖ్యమైన అంశమని, దీని పైన చాలా కేసులు దాఖలు అయ్యే అవకాశం ఉన్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని, ప్రతి అంశం నిబంధనల ప్రకారం జరిగేలా చూడాలని కలెక్టర్ తెలిపారు. అధికారిక ప్రకారం మాత్రమే రిజర్వేషన్ అంశాలను పరిశీలించాలని అన్నారు. నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, అప్పీళ్ళ పరిష్కారం, గుర్తుల కేటాయింపు, పోటి చేసే అభ్యర్థుల ప్రకటన పకడ్బందీగా జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. ఎన్నికల్లో పోటీచేయు అభ్యర్థులకు సంబంధించిన కర పత్రాలు, గోడ పత్రాలు, ప్రచార వాహనాల అనుమతులను తీసుకోవాలంటే (మిగతా 2లో)



# యూట్యూబ్ ఇంటర్వ్యూ ప్రాణగండమైంది..

**సూర్య, వేములవాడ**

గత కొన్నేళ్లుగా తండ్రిని ఎవరు చంపారో తెలియని ప్రశ్నకు యూట్యూబ్ చానల్ లో వచ్చిన ఇంటర్వ్యూతో జవాబు దొరికి, వ్యక్తి హత్యకు దారితీసింది. వివరాల్లోకి వెళితేరాజన్న సిరిసిల్ల జిల్లా తంగళ్ళపల్లి మండలం గండి లచ్చపేటకు చెందిన పీపుల్స్ వార్ మాజీ నక్సలైట్ బెల్లపు సిద్దన్న అలియాస్ నర్సయ్య (58)దారుణ హత్యకు గురయిన సంఘటన కలకలం రేపింది. వేములవాడ అర్బన్ మండలం జగిత్యాల పట్టణానికి చెందిన జక్కుల సంతోశ్ అనే వ్యక్తి బెల్లపు సిద్దన్నను హతమార్చి జగిత్యాల పీఎస్లో లొంగిపోయాడు.

**- హత్యకు గల కారణాలు..**

సుమారు 46 ఏళ్ల క్రితం తాను అజ్ఞాతంలో ఉన్న సమయంలో సంతోశ్ తండ్రి పెద్దన్నను పార్టీ ఆదేశాలతో హత్య చేసినట్లు నర్సయ్య ఇటీవల ఒక యూట్యూబ్ చానల్ ఇంటర్వ్యూలో చెప్పాడు. ఆ సమాచారంతో సంతోశ్ పగ తీర్చుకునేందుకు పథకం వేశాడు. నర్సయ్య అభిమానిని అంటూ పరిచయం చేసుకొని స్నేహం పెంచుకున్నాడు. ఈ క్రమంలోనే గురువారం సాయంత్రం అగ్రహారం గుట్టకు పిలిచి నర్సయ్యను దారుణంగా హత్య చేసినట్లు సమాచారం.



**- పథకం ప్రకారం హత్య..**

మృతుడిని తన యూట్యూబ్ ఛానల్ ఇంటర్వ్యూ కోసం రావాలని నిందితుడు జగిత్యాల నివాసి జక్కుల సంతోష్ పిలవడంతో, ఆయన ఇంటి నుండి బయలుదేరినట్లు కుటుంబ సభ్యులు వెల్లడించారు. తర్వాత అగ్రహారం సమీపంలోని గుట్టల వద్ద రాళ్లతో కొట్టి హత్య చేసినట్లు గుర్తించారు. ఈ హత్య ఘటనపై మృతుడి కుటుంబ సభ్యులు వ్యక్తం చేసిన అనుమానాల నేపథ్యంలో జక్కుల సంతోష్ పై పోలీసులు కేసు నమోదు చేసి, దర్యాప్తు ప్రారంభించారు.

**- సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎస్పీ..**

హత్య జరిగిన సంఘటన స్థలాన్ని ఎస్పీ మహేష్ బి గీతే పరిశీలించారు. హత్యకు సంబంధించిన విషయాలపై స్థానిక పోలీసులతో ఆరా తీశారు. కేసు వివరాలు క్షుణ్ణంగా పరిశీలించి, దర్యాప్తు చేపట్టాలని ఆదేశించారు.

# గ్రామ పంచాయతీ ఎన్నికలు పారదర్శకంగా నిర్వహించాలి

*(మొదటి పేజి తరువాయి)*

సంబంధిత మండల తహసిల్దార్లను సంప్రదించాలని తెలిపారు. గ్రామాలలో ఎక్కడైనా సర్పంచ్ అభ్యర్థికి 8, వార్డు సభ్యులకు 6 కంటే ఎక్కువ నామినేషన్ దాఖలు ఐతే తమకు తెలియ జేయాలని అన్నారు. అభ్యర్థుల అన్ని వివరాలు నామినేషన్ పత్రాలలో పూర్తిగా నమోదు చేయా లని, లేనిచో అట్టి నామినేషన్‌ను తిరస్కరించాలని సూచించారు. ప్రతి చిన్న అంశాన్ని, అనుమా నాలను శిక్షణ లో పూర్తి స్థాయిలో విచారించి తెలుసుకోవాలని కలెక్టర్ సూచించారు. ట్రైనింగ్ హాల్ నుంచి పూర్తి అవగాహనతో బయటకు వెళ్లాలని అన్నారు. ఎన్నికల ప్రవర్తన నియమ వళికి లోబడి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో ఎలాంటి పొరపాట్లు జరుగకుండా పగడ్బందీగా ఎన్నికలు నిర్వహించుటకు అధికారులు సమన్వయంతో క్షేత్ర స్థాయిలో పర్యవేక్షణ చేయాలని అన్నారు. ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ కు ఒకరోజు ముందుగా కొత్త బ్యాంక్ ఖాతా తీసుకునే విధంగా వారికి తెలియజేయాలని సూచించారు. ఎన్నికలకు సంబంధించిన నామినేషన్ ఒరిజినల్ పత్రాలను సంబంధిత గ్రామ పంచాయతీలలోని ఆర్వో ల వద్ద పొందవచ్చని తెలిపారు. జిరాక్స్ కాపీ లు వాడవద్దని, వార్డు సభ్యుడు పోటీ కోసం అదే వార్డు సభ్యుడు ప్రొపోజర్ గా ఉండాలి. సర్పంచ్ గా పోటీచేసే అభ్యర్థి డిపాజిట్ క్రింద కేటగిరి వారిగా చెల్లించాలని, ఏమైనా అప్పీల్ ఉంటే ఆర్ డి వో ను సంప్రదించాలని సూచించారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జగిత్యాల ఆర్డీవో మధుసుధన్, జిల్లా వ్యయ పరిశీలకులు జనరల్ అబ్జర్వర్ జి. రమేష్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్, మదన్ మోహన్, రేవంత్, జిల్లా నోడల్ అధికారులు, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తా

## - మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**



జర్నలిస్టుల సంక్షేమం కోసం కృషి చేస్తానని రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు. జగిత్యాల పట్టణానికి చెందిన సీనియర్ పాత్రికేయుడు, ఐ న్యూస్ రిపోర్టర్ మమ్మద్ షఫీ అనారోగ్యానికి గురై హైదరాబాదులోని ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతుండగా మంత్రి లక్ష్మణ్ కుమార్ షఫీ చికిత్స కోసం రూ. 50,000 ఆర్థిక సాయం అందజేశారు. శుక్రవారం జగిత్యాల ప్రెస్ క్లబ్ లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్థిక సహాయాన్ని అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ తాను రాజకీయంగా ఎదగడానికి కారణమైన పాత్రికేయ మిత్రులను ఎప్పుడు మరిచిపోనని అన్నారు. తాను ప్రతిపక్షంలో ఉన్నప్పుడు జగిత్యాల పాత్రికేయులు తనకు ఎన్నో విధాల సహకరించారని గుర్తు చేశారు. పాత్రికేయులకు ఎలాంటి సమస్యలున్న తన దృష్టికి తీసుకువస్తే పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. పాత్రికేయుడు షఫీ ఆరోగ్య పరిస్థితిని తెలుసుకొని తాను వ్యక్తిగతంగా ఆసుపత్రికి వెళ్లి యజమాన్యంతో మాట్లాడి త్వరగా శస్త్ర చికిత్స జరిగేలా చూడడం జరిగిందన్నారు. ఆసుపత్రి బిల్లు ను కూడా సాధ్యమైనంత మేరకు తగ్గించే ప్రయత్నం చేసినట్లు తెలిపారు. షఫీ కుటుంబ ఆర్థిక పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని తాను రు. 50 వేలు ఆర్థిక సహాయాన్ని అందిస్తున్నట్లు మంత్రి లక్ష్మణ్ కుమార్ తెలిపారు. తాను కిందిస్థాయి నుండి ఎదిగిన వ్యక్తినని, పాత్రికేయుల సాధక బాధకాలు తనకు తెలుసునన్నారు. పాత్రికే యులకు ఎలాంటి సమస్య వచ్చినా వాటిని పరిష్కరించడంలో ముందుంటానని మంత్రి లక్ష్మణ్ కుమార్ హామీ ఇచ్చారు. అక్రిడేషన్లు, ఇళ్ల స్థలాలు, హెల్త్ కార్డుల విషయంలో సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశంతో మంత్రిగా ఎదిగానని, ప్రజలకు ఏ కష్టం వచ్చినా తాను అండగా ఉంటానన్నారు. జగిత్యాల ఎస్సీ హాస్టల్ విద్యార్థి హిమేష్ చంద్ర ప్రమాదవశాత్తు పిడుగుపాటుకు గురి కాగా తాను వ్యక్తిగతంగా చొరవ తీసుకొని విద్యార్థి కుటుంబానికి ఒక్క పైసా కూడా ఖర్చు కాకుండా రూ. 18 లక్షలు ఆసుపత్రి బిల్లు తన మంత్రిత్వ శాఖ ద్వారా చెల్లించినట్లు తెలిపారు. షఫీ ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని ప్రత్యేక శ్రద్ధ చూపి ఆర్థిక సాయం అందించిన మంత్రి లక్ష్మణ్ కుమార్ కు పాత్రికేయుల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాజంగి నందయ్య, మాజీ మున్సిపల్ చైర్పర్సన్ అడువాల జ్యోతి లక్ష్మణ్, సీనియర్ పాత్రికేయులు పిఎస్ రంగారావు, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్టు యూనియన్ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు చీటీ శ్రీనివాసరావు, బెజ్జంకి సంపూర్ణ చారి, జిల్లా యూనియన్ నాయకులు గడ్డల హరికృష్ణ, హైదర్, సిరిసిల్ల వేణుగోపాల్, నరేష్, రాజిరెడ్డి, పవిత్ర, సీనియర్ పాత్రికేయులు టీవీ సూర్యం, మల్లారెడ్డి, అంజయ్య, మదన్మోహన్, ప్రదీప్, వంశీ, రాజేష్, నారాయణరెడ్డి, మారుతి, లక్ష్మణ్, సామ మహేష్, సట్ట శ్రీనివాస్ ఫజల్, ఇక్రమొద్దీన్ తదితరులు పాల్గొన్నారు.

# పోలింగ్ సిబ్బంది మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

గ్రామ పంచాయతీ ఎన్నికల నిర్వహణ ఏర్పాట్లలో భాగంగా మొదటి ర్యాండమైజేషన్ ప్రక్రియ పూర్తి చేసినట్లు ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ తెలిపారు. గ్రామ పంచాయతీ ఎన్నికలలో భాగంగా జిల్లా సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయంలో శుక్రవారం మొదటి విడత ర్యాండమైజెషన్ ప్రక్రియ ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ నేతృత్వంలో నిర్వహించారు. కార్యక్రమంలో నోడల్ అధికారులు డీఆర్డీఓ శేషాద్రి, జడ్పీ సీఈవో వినోద్ కుమార్, జడ్పీ డిప్యూటీ సీఈవో గీత, డీపీఓ షరీఫుద్దిన్, ఏవో రాంరెడ్డి, ఈడీఎం శ్రీనివాస్ అధికారులు పాల్గొన్నారు.



# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యం

*(మొదటి పేజి తరువాయి)*

నమ్మకాన్ని నిలబెట్టేందుకు కృషి చేస్తానని అన్నారు. ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు మాట్లాడుతూ బీసీ రిజర్వేషన్లు, అభ్యర్థులకు అవకాశాలివ్వడంలో కాంగ్రెస్ ప్రభుత్వం చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకువస్తోందని, రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్‌ను బలపరచాలని కోరారు. కాంగ్రెస్ గెలిచిన గ్రామాలకు మంత్రి సహకారంతో ప్రత్యేక అభివృద్ధి నిధులుగా రూ. 10 లక్షలు అందజేస్తామని తెలిపారు .కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, డిసిసి అధ్యక్షులు గాజంగి నందయ్య, ఇన్‌చార్జ్ జువ్వాడి నర్సింగరావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తిరుమల గంగాధర్, మండల అధ్యక్షులు కొంతం రాజం, మార్కెట్ కమిటీ చైర్మన్ పన్నాల అంజిరెడ్డి, యూత్ కాంగ్రెస్ మాజీ నియోజకవర్గ అధ్యక్షులు ఎలేటి మహిపాల్ రెడ్డి, ఉపాధ్యక్షులు%-%బీసీ సెల్ జిల్లా అధ్యక్షులు గడ్డం వెంకటేష్ గౌడ్, ఎం.ఏ. నయీమ్, సీనియర్ నాయకులు అన్నమ అనిల్, శీలం వేణుగోపాల్, తదితర నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పౌష్టికాహారంతో పిల్లలకు ఆరోగ్యం

## - డాక్టర్ చందు

**సూర్య, హుజురాబాద్**




ఎదుగుతున్న పిల్లలకు తల్లిదండ్రులు పోషకాహారం అందించాలని, దీంతో వారు సరైన ఆరోగ్యంతో ఉంటారని హుజురాబాద్ డిప్యూటి డిఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ చందు అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని గణేష్ నగర్ లోని అంగన్ వాడి కేంద్రంలో వైద్య ఆరోగ్యశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం సభ, స్నేహిత - 2 కార్యక్రమాలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రేపటి పౌరులైన పిల్లలు సమతుల ఆహారం తీసుకోవాలని, అప్పుడు వారికి సంపూర్ణ ఆరోగ్యం లభిస్తుందని అన్నారు. బాల్య దశ నుండే సరైన ఆహార అలవాట్లు పిల్లలకు తల్లిదండ్రులు కల్పించాలని, తద్వారా ఆరోగ్యవంతులైన పౌరులు తయారవుతారని అన్నారు. గర్భిణీ స్త్రీలు సాధారణ ప్రసవం అయ్యే విధంగా చూసుకోవాలని, తొందరపడి సిజేరియన్లకు సిద్ధపడరాదని అన్నారు. ప్రభుత్వ ఆసుపత్రిలో గర్భిణీ స్త్రీలకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం అందిస్తుందని అన్నారు. మహిళలు ఆరోగ్యవంతులైతే ఆ కుటుంబం బాగు పడుతుందన్నారు. అంగన్ వాడి కేంద్రాలలో పిల్లలకు అందించే పౌష్టికాహారాన్ని వినియోగించుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో హుజురాబాద్ సిడిపిఓ మరాఠీ సుగుణ, డాక్టర్ తులసీదాస్, డాక్టర్ జరీనా, డాక్టర్ మధుకర్, అంగన్ వాడి సూపర్ వైజర్ రమ్య రెడ్డి, హెల్త్ అసిస్టెంట్ సత్యం, వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది, ఆశా కార్యకర్తలు, అంగన్ వాడి టీచర్లు, తల్లులు పాల్గొన్నారు.

# వేసెక్టమీ శస్త్ర చికిత్సల క్యాంపును సందర్శించిన డీఎంహెచ్ఓ

**సూర్య కరీంనగర్**

వేసెక్టమీ అవగాహన పక్షోత్సవాల సందర్భంగా కరీంనగర్ జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహిస్తున్న వేసెక్టమీ శస్త్ర చికిత్సల క్యాంపును జిల్లా డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ, కుటుంబ నియంత్రణ కార్యక్రమ అధికారి డాక్టర్ సనా జవేరియా కలిసి సందర్శించారు. వారు మాట్లాడుతూ పురుషుల కోసం వేసెక్టమీ అత్యంత సురక్షితమైన, విశ్వసనీయమైన శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతి అని, ఆరోగ్యం, శక్తి, పురుషత్వంపై ఎలాంటి ప్రభావం ఉండదని తెలిపారు. ఆపరేషన్ అనంతరం కొద్ది రోజులు సూచనలు పాటిస్తే సరిపోతుందని, కొన్ని నెలల పాటు తాత్కాలిక పద్ధతులు ఉపయోగించాలని సూచించారు. క్యాంపులో వేసెక్టమీ సర్జన్ డాక్టర్ మహమ్మద్ అలీం శస్త్ర చికిత్సలు నిర్వహించారు. ఈరోజు కరీంనగర్ జీజీహెచ్‌లో 7 మందికి, జమ్మికుంటలో 6 మందికి మొత్తం 13 మందికి వేసెక్టమీ శస్త్ర చికిత్సలు జరిగాయి. డిసెంబర్ 4 వరకు కరీంనగర్, హుజురాబాద్, జమ్మికుంట ఆసుపత్రుల్లో క్యాంపులు కొనసాగనున్నందున అర్హులైన పురుషులు కుటుంబ నియంత్రణ పద్ధతిగా దీనిని వినియోగించుకోవాలని సూచించారు.




# సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో ఉన్నత స్థానాలకు ఎదగాలి

**- ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ - పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలి**
**- ప్లాస్టిక్ ను వినియోగించవద్దు - సిరిసిల్ల గీతానగర్ జడ్పీ హైస్కూల్లో జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక ప్రదర్శన**
**- ఆలోచింపచేసేలా, ఆకట్టుకునేలా వివిధ ఎగ్జిబిట్స్**

**సూర్య రాజన్న సిరిసిల్ల.**

సీవీ రామన్, అబ్దుల్ కలాం స్ఫూర్తితో విద్యార్థులు ఉన్నత స్థానాలకు ఎదగాలని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ పిలుపు ఇచ్చారు.సిరిసిల్ల జిల్లా కేంద్రంలోని గీతానగర్ జడ్పీ ఉన్నత పాఠశాలలో వికసిత్, ఆత్మ నిర్భర్ భారత్ లో భాగంగా పాఠశాలల విద్యార్థుల జిల్లాస్థాయి ఇన్ స్పైర్, విద్యా వైజ్ఞానిక





ప్రదర్శన, రాజ్య స్థరీయ బాల్ వైజ్ఞానిక ప్రదర్శన (ఆర్ఎస్ బీవీపీ) శుక్రవారం నిర్వహించగా, ముఖ్య అతిథిగా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ హాజరయ్యారు. ముందుగా జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా పలువురు విద్యార్థుల నృత్యాలు ఆకట్టుకున్నాయి. వివిధ పాఠశాలల విద్యార్థులు తయారు చేసిన ఎగ్జిబిట్స్ ను పరిశీలించి, ఎలా తయారు చేశారు? వాటి వినియోగం, వచ్చే ఫలితాలను అడిగి తెలుసుకుని, విద్యార్థులను అభినందించారు. అనంతరం ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్ మాట్లాడుతూ విద్యార్థులు తరగతిలో నేర్చుకున్న పాఠ్యాంశాలపై ప్రయోగాలు చేయాలని సూచించారు.ప్రయోగాలతోనే ఆ పాఠ్యాంశంపై మంచి అవగాహన వస్తుందని, అది ఎంతో ఉపయోగపడుతుందని వివరించారు. సౌర విద్యుత్, పవన విద్యుత్, థర్మో డైనమిక్స్, కిరణజన్య సంయోగ క్రియ తదితర అంశాలపై విద్యార్థులకు ప్రశ్నలు వేసి, సమాధానాలు రాబట్టారు. సైన్స్ మ్యూజియం కోసం కావలసిన స్థలం కోసం ప్రతిపాదనలు పంపాలని, వివిధ సైన్స్ పరికరాలపై విద్యార్థులకు అవగాహన వచ్చేందుకు సైన్స్ ఎగ్జిబిషన్ నిర్వహిస్తామని పేర్కొన్నారు.కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి వినోద్ కుమార్, జిల్లా సైన్స్ అధికారి దేవయ్య, స్కూల్ ప్రిన్సిపాల్ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ చిత్రపటానికి ఆటో కార్మిక నాయకుల పాలభిషేకం

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో శుక్రవారం ఆటో కార్మిక నాయకులు, డ్రైవర్లు కేటిఆర్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా టిఆర్ఎస్ సీనియర్ నాయకులు నిమ్మశెట్టి విజయ్, మారం కుమార్,సిరిగిరి చందు జోగినీ శంకర్‌లు వారికి మద్దతు పలికారు. అనంతరం ఆటో యూనియన్ నాయకులు మాట్లాడుతూ మహాలక్ష్మి ఉచిత బస్సు వల్ల ఇప్పటివరకు 200 మంది ఆటో డ్రైవర్లు ఉపాధి లేక ఆత్మహత్యలు చేసుకున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కాంగ్రెస్ ప్రభుత్వం ఆటో డ్రైవర్లను అధికారంలోకి రావడానికి వాడుకుందని, ఎలక్షన్ మేనిఫెస్టోలో ప్రతినెలా 1000 రూపాయలు చొప్పున ఆటో డ్రైవర్లకు జీతభత్యం ఇస్తామని చెప్పి మాట తప్పిందని విమర్శించారు.



ఒక్కొక్క ఆటో డ్రైవర్‌కి 24 వేల రూపాయలు రేవంత్ సర్కార్ బాకీ ఉందని గుర్తుచేశారు. రెక్క ఆడితే గాని డొక్కాడని పరిస్థితిలో ఆటో డ్రైవర్లు ఉన్నారని వాపోయారు. పిల్లల చదువులకు రోజు పూట గడవడానికి ఇబ్బంది ఉందని, ఫ్రీ బస్సు వల్ల రోజు రోజుకి అన్యాయానికి గురవుతున్నామని, ఉపాధి కోల్పోతున్నామని వాపోయారు. తమ బాధను ఇప్పటికైనా ప్రభుత్వం పట్టించుకోని ఆటో కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరారు. గతంలో ఆటో డ్రైవర్లకు రోడ్ టాక్స్ బిఆర్ఎస్ ప్రభుత్వం రద్దు చేసిందని కొనియాడారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీలో ఉన్నటువంటి అటో డ్రైవర్లకు కూడా పార్టీలకు అతీతంగా ఉచిత ప్రమాద బీమా నమోదు చేయిస్తామని తెలిపారు. మా కుటుంబాలకు భరోసానిచ్చినటువంటి బీఆర్ఎస్ పార్టీకి, మాజీ మంత్రి కేటీఆర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ సీనియర్ నాయకులు అంజద్ పాషా, మహ్మద్ రఫీ,ఎండి వకీల్,మేడిపల్లి రాజు,బొజ్జ సుకుమార్, ఎంఎ జావీద్, మిఠాయి శంకరయ్య, బోడిగే దుర్గయ్య,పెంట రాజేష్, ఎండి అలీ షేక్, ఎండి అబ్జల్ పాషా రుద్రారం లింగయ్య, సుంకపాక దేవరాజు,నవీన్ సుంకపాక శేఖర్ ఉన్నారు.

## కస్తూర్బా గాంధీ స్కూల్‌లో ఆరోగ్య శిబిరం

**సూర్య బోయినపల్లి**



బోయిన్పల్లి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంను బోయిన్పల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్య బృందం సందర్శించి, పిల్లలకు వైద్య పరీక్షలు చేసి అవసరమైన మందులను పంపిణీ చేశారు. తదనంతరం పిల్లలకు నోటి పరిశుభ్రత, హ్యాండ్ వాష్ టెక్నిక్, చలికాలంలో వచ్చే నిమోనియా, అస్తమా, ఎలర్జీకి సంబంధించిన వ్యాధులుపై పిల్లలకు అవగాహన కల్పించారు. అనంతరం స్కూల్ హాస్టల్‌ను సందర్శించి పిల్లలకు పరిశుభ్రమైన పోషకాహారాన్ని, వేడి వేడిగా ఎప్పటికప్పుడు అందించాలని వార్డెన్‌కి సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ కార్తీక్, సూపర్వైజర్సు టి.హేమలత, ఎస్.ఓ లింగవ్వ, సబ్ సెంటర్ ఆరోగ్య కార్యకర్త ఉషాదేవి, స్కూల్ ఆరోగ్య కార్యకర్త ప్రసన్న, ఆశా కార్యకర్త లత తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా మహాత్మ జ్యోతి బాపూలే వర్ధంతి

**- నివాళులర్పించిన ముదిరాజ్ సంఘం నాయకులు**

**సూర్య గంభీరావుపేట**



మహాత్మా జ్యోతిబా పూలే 132వ వర్ధంతి వేడుకలు మండల కేంద్రంలో ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షులు శాత్రబోయిన లక్ష్మణ్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. జ్యోతిరావు పూలే నిర్వహించిన ఆలోచన విధానం అంటరానితనం అక్షరాస్యత సామాన్య పౌరుడికి సమానత్వం కల్పించేందుకు రిజర్వేషన్లు ఉండాలని ఆలోచన విధానాన్ని అందరు కూడా తూచా తప్పకుండా పాటించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా ముదిరాజ్ సంఘం ఉపాధ్యక్షులు శివంది దేవేందర్, మండల గౌరవ అధ్యక్షులు వీరబోయిన రమేష్, మండల ప్రధాన కార్యదర్శి పిట్ల బాబు, బిజెపి మండల అధ్యక్షుడు కోడి రమేష్, కోశాధికారి తోక దేవదాస్, మండల మత్స్యశాఖ అధ్యక్షులు నాగారం దేవేందర్, చాత్ర బోయిన బాలయ్య, దండ బోయిన లచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## చెక్ పోస్టుల వద్ద క్షుణ్ణంగా వాహనాలు తనిఖీ చేయాలి

**- జిల్లా ఎస్పీ మహేష్ బి గితే**

**సూర్య, వేములవాడ**



గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా వేములవాడ రూరల్ పోలీస్ స్టేషన్ పరిధి, లోని ఫజుల్ నగర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ఈరోజు ఆకస్మిక తనిఖీ చేసి వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలించడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహనాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలించారు. ఈ తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహారించందంతో పాటు,వాహనాలను క్షుణ్ణముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.ఎస్పీ వెంట సిఐ శ్రీనివాస్, ఎస్ఐ వెంకట్రాజం,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.

## కేసిఆర్, కేటిఆర్‌లను విమర్శించే స్థాయి ఆది శ్రీనివాస్‌కు లేదు

**- బీఆర్ఎస్ యూత్ నేతలు పోతు అనిల్**

**సూర్య, వేములవాడ**



కేసిఆర్, కేటిఆర్‌లను విమర్శించే స్థాయి ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్‌కి లేదని బిఆర్ఎస్ యూత్ నాయకులు పోతు ఆనీల్,మంతె సందీప్ సయ్యద్ ఉమర్, అంజత్ పాషా, రాకేష్ అన్నారు. వారు మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు బీఆర్ఎస్ నాయకులపై రౌడిల్లగా మాట్లాడే మాటాలను ఖండించారు. చోటా మోటా నాయకులు ప్రజా క్షేత్రంలో కౌన్సిలర్లుగా కూడా గెలవలేరనీ ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్ అధికారంలో 10 ఏళ్లలో పదవులు పోంది, పార్టీ మారిన నాయకులు విమర్శిస్తుంటే ఊసరవెల్లి సైతం సిగ్గుపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎండి రఫీ, మేడిపల్లి రాజు, సుంకపాక దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థినిల భద్రతపై ప్రత్యేక అవగాహన

**- జిల్లా షీ టీమ్**

**సూర్య గంభీరావుపేట**



రాజన్న సిరిసిల్ల జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే ఆదేశాల మేరకు జిల్లా షీ టీమ్ బృందం ప్రతి రోజు జిల్లా పరిధిలో ఉన్న విద్య సంస్థలు సందర్శిస్తూ గుడ్ టచ్, బ్యాడ్ టచ్, ర్యాగింగ్, ఇవిటీజింగ్,పోక్సో, షీ టీమ్స్,మహిళా చట్టాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుంది.అందులో భాగంగా జిల్లా లోని గంభీరావుపేట పోలీస్ స్టేషన్ పరిధిలోని మల్లారెడ్డిపేట గ్రామంలో జిల్లా పరిషత్ పాఠశాలను శుక్రవారం సందర్శించి విద్యార్థులకు షీ టీమ్ ఏఎస్ఐ ప్రమీల అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వేధింపులకు గురైన వెంటనే 8712656425 షీ టీమ్‌కి ఫిర్యాదు చేయాలని, ఇలాంటి సంఘటనలకు ఎవరైనా పాల్పడిన వారిపై కఠిన చర్య లు తీసుకుంటున్నామని హెచ్చరించారు.పిర్యాదు చేసినవారి వివరాలు గోప్యంగా ఉంచడం జరుగుతుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో వీరయ్య, సిబ్బంది శ్రీలత, ప్రియాంక, శ్రీనివాస్, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.



# విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలి

## - పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలి
## - అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

విద్యార్థులు ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ జ్ఞానాన్ని సంపాదించాలని, పరిశోధనల ద్వారానే కాలానుగుణంగా బాల శాస్త్రవేత్తలను తయారు చేయాలని అదనపు కలెక్టర్లు బి.ఎస్. లత, బి. రాజ గౌడ్ లు అన్నారు. శుక్రవారం జగిత్యాల పురాతన హైస్కూల్ లో 53వ జిల్లా స్థాయి బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-26 ఇన్స్పైర్ మనాక్ అవార్డ్స్ 2024 -25 కార్యక్రమం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమం ప్రారంభోత్సవానికి జిల్లా అదనపు కలెక్టర్ బి.ఎస్. లత, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, జిల్లా విద్యాధికారి కె. రాము ముఖ్య అతిథులుగా




పాల్గొని ప్రారంభించడం జరిగింది. అనంతరం విశిష్ట అతిథిగా రాష్ట్ర ఎస్సీఈఆర్టీ డైరెక్టర్ జి. రమేష్ హాజరైనారు. అనంతరం విద్యార్థుల నూతన ఆవిష్కరణలతో ఉన్న తరగతి గదులను సందర్శించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశిస్తూ జిల్లా సైన్స్ అధికారి మచ్చ రాజశేఖర్ మాట్లాడుతూ 53వ బాల వైజ్ఞానిక ప్రదర్శిని 2025-26కు సంబంధించి జిల్లా స్థాయిలో 350 ప్రదర్శనలు 13వ ఇన్స్పైర్ మనాక్ అవార్డుకి సంబంధించి 118 ప్రదర్శనలు వచ్చినట్లు తెలిపారు. బాల శాస్త్రవేత్తల ఆలోచనలకు ఒక రూపం రూపొందించి విద్యార్థులంతా ప్రదర్శనలు తీసుకొని రావటం జరిగిందని, వికసిత భారత్ ప్రధాన అంశముగా సుమారుగా 400 వినూత్న ఆలోచనలు విద్యార్థులచే రూపొందించడం జరిగిందని తెలిపినారు. ఈ కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష కోఆర్డినేటర్లు, మండల విద్యాధికారులు, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యాశాఖ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఎన్నికల ప్రక్రియలో ఉపాధ్యాయుల పాత్ర కీలకం

## - జిల్లా ఎన్నికల పరిశీలకులు, ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ గాజర్ల రమేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ప్రజాస్వామ్య వ్యవస్థకు పునాది లాంటి ఎన్నికల ప్రక్రియలో ఉపాధ్యాయుల పాత్ర అత్యంత కీలకమైనదని ఎస్.సి.ఇ.ఆర్.టి డైరెక్టర్ గాజర్ల రమేష్ అన్నారు. శుక్రవారం ఎన్నికల విధుల్లో భాగంగా జగిత్యాల జిల్లా ఎన్నికల పరిశీలకులుగా విచ్చేసిన గాజర్ల రమేష్ ను మర్యాదపూర్వకంగా స్టేట్ టీచర్స్ యూనియన్ జిల్లా శాఖ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ ఎన్నికలు సజావుగా సమర్థవంతంగా, నిర్వర్తించడంలో ఉపాధ్యాయుల కృషి ఎంతో ఉంద



న్నారు. ఎన్నికల ప్రవర్తన నియమావళి తూచా తప్పకుండా పాటించి జరగబోయే ఎన్నికలు నిష్పక్షపాతంగా వ్యవహరించి విజయవంతంగా పూర్తి చేయాలని ఉపాధ్యాయులకు పిలుపునిచ్చారు. అనారోగ్య ఇబ్బందులు, ఫీడింగ్ మదర్, రిటైర్మెంట్కు అతి దగ్గరలో ఉన్న ఉపాధ్యాయులకు ఎన్నికల విధుల నుంచి మినహాయింపు గురించి ఎస్టియు నాయకులు రమేష్ని కోరగా వారు సానుకూలంగా స్పందించారు. జిల్లా విద్యాధికారి రాము, అలాగే డిఆర్డివో రఘువరన్ తో కలిసి జగిత్యాల జిల్లా శాఖ పక్షాన పుష్ప గుచ్ఛం అందజేశారు. అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు బైరం హరికిరణ్, పాలేపు శివరామకృష్ణ, రాష్ట్ర నాయకులు మచ్చ శంకర్, జిల్లా ఆర్థిక కార్యదర్శి మేకల ప్రవీణ్, కథలాపూర్, రాయికల్ మండలాల అధ్యక్షులు నల్ల రాజ్ కిరణ్, విద్యామని కృష్ణ ఉన్నారు.

# మెడికల్ కాలేజీ విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై క్విజ్ కాంపిటీషన్

**సూర్య జగిత్యాల రూరల్**

డిసెంబర్ ఒకటవ తేదీన జరిగే ప్రపంచ ఎయిడ్స్ వ్యాధి నివారణ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం స్థానిక గవర్నమెంట్ మెడికల్ కాలేజీ లో విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధిపై క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న జిల్లా వైద్యాధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, మెడికల్ కాలేజీ ప్రిన్సిపాల్ డాక్టర్ సునీల్ రావు, గవర్నమెంట్ జనరల్ హాస్పిటల్ సూపరింటెండెంట్ డాక్టర్ కృష్ణమూర్తి, జిల్లా ఎయిడ్స్ వ్యాధి నివారణ ప్రోగ్రాం ఆఫీసర్ డాక్టర్ ఎన్ శ్రీనివాస్ వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ అర్చన విద్యార్థులకు ఎయిడ్స్ వ్యాధి, లక్షణాలు అది




వ్యాపించే విధానం పరీక్షించే విధానాల గురించి, చికిత్సల రకాలపై అవగాహన కల్పించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులందరూ ఎయిడ్స్ వ్యాధిపై అవగాహన పెంచుకొని ప్రజలలో విస్తృతమైన అవగాహన కల్పించాలని, సురక్షిత లైంగిక విధానాలు, సురక్షితమైన రక్తం ఎక్కించుకోవలెనని,ఎవరికైనా లక్షణాలు కనిపించినట్లయితే హాస్పిటల్కు పంపించి చికిత్స తీసుకునే విధంగా తోడ్పాటు నందించాలని సూచించారు. ఆ తర్వాత అసిస్టెంట్ ప్రొఫెసర్లైన డాక్టర్ నీతూ, డాక్టర్ సుమలత, డాక్టర్ పవన్, డాక్టర్ ప్రవీణ్ విద్యార్థులను 10 గ్రూపులుగా విభజించి క్విజ్ కాంపిటీషన్ నిర్వహించారు. ఇందులో విజేతలైన వారికి డిసెంబర్ ఒకటి నాడు జరిగే వరల్డ్ ఎయిడ్స్ డే కార్యక్రమంలో ప్రథమ, ద్వితీయ, తృతీయ బహుమతులు అందజేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జి జి హెచ్ ఇంచార్జ్ సూపర్నెంట్ డాక్టర్ ఎంజీ కృష్ణమూర్తి, వైద్య కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపల్ డాక్టర్ సునీల్, తదితరులు సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

# వృద్ధుల కోసం జెరియాట్రిక్ వైద్య సేవలు

## - జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి. నరేష్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

వయో వృద్ధులు (సీనియర్ సిటిజన్లు) ప్రత్యేక జెరియాట్రిక్ వైద్య సేవలు, కన్సల్టేషన్ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా సంక్షేమాధికారి డాక్టర్ బి. నరేష్ కోరారు. శుక్రవారం ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో వయో వృద్ధుల కోసం ప్రభుత్వం ఏర్పాటు చేసిన జెరియాట్రిక్ ఉచిత వైద్య సేవల విభాగాన్ని జిల్లా సంక్షేమాదికారి ప్రారంభించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఈ విభాగం లోని సేవలను నిపుణులైన జెరియాట్రిక్ వైద్యులచే ఉచిత వైద్య పరీక్షలు పూర్తి ఆరోగ్య పరిశీలన కౌన్సెలింగ్ ఉంటుందన్నారు. సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ తమ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పి. నర్సింహా రావు వినతిపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పందించి రాష్ట్ర వ్యాప్తంగా వృద్ధుల కోసం జెరియాట్రిక్ వార్డులు జిల్లా ప్రభుత్వ అస్పత్రుల్లో ఏర్పాటు చేయడం పట్ల



కృతజ్ఞతలు తెలిపారు. డిప్యూటీ డిఎంహెచ్.వో శ్రీనివాస్ మాట్లాడుతూ సీనియర్ సిటిజెన్లకు డయాబెటిస్, రక్తపోటు, గుండె, మూత్రపిండాలు, శ్వాసకోశ సమస్యలు,పక్షవాతం,మధుమేహం వంటి వృద్ధాప్య సంబంధిత వ్యాధులకు ఉచిత చికిత్స పొందవచ్చని, అలాగే, ఫిజియోథెరపీ సేవలు కూడా అందుబాటులో ఉంటాయని వివరించారు. ఈ కార్యక్రమంలో జనరల్ ఆస్పత్రి ఆర్.ఎం.వో విజయ్ రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ జిల్లా అధ్యక్షులు హరి అశోక్ కుమార్, జిల్లా కార్యదర్శి గౌరి శెట్టి విశ్వనాతం, రిటైర్డ్ జాయింట్ కలెక్టర్ కృష్ణా రెడ్డి, సీనియర్ సిటిజెన్స్ ప్రతినిధులు పి.హన్మంత్ రెడ్డి, ఎం.డి. యాకూబ్,వెలముల ప్రకాష్ రావు, ఎఫ్.ఆర్.వో. కొండయ్య, కరుణ, రాధ తదితరులు పాల్గొన్నారు.

# వేములవాడ దేవస్థానానికి పశువుల గడ్డి కట్టలు దానం

**సూర్య, గొల్లపల్లి**



దమ్మన్నపేట గ్రామము, గొల్లపల్లి మండలము, జగిత్యాల జిల్లా, నుండి చింతకుంట శ్రీనివాస్ తండ్రి లచ్చయ్య గారు, వారి యొక్క పొలంలోనున్న పశువుల గడ్డి కట్టలు 51, వీటిని, ట్రాక్టర్ ద్వారా శ్రీ రాజరాజేశ్వర దేవస్థానం, వేములవాడ, లోని గోశాలకు గడ్డి కట్టలను దానమిచ్చినారు. గోశాల ఇన్చార్జ్ వెంకటేష్కి అప్పజెప్పడం జరిగినది.

# ఎన్.ఏస్.వి.కుటుంబ నియంత్రణ శిబిరం విజయవంతం

**సూర్య జగిత్యాల టౌన్**




జగిత్యాల జనరల్ హాస్పిటల్లో శుక్రవారం నిర్వహించిన పురుషులకు చేసే ఎన్. ఎస్. వి. శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతిలో విజయవంతంగా 17 ఆపరేషన్లు చేసినట్టు ఎన్ ఎస్ వి సర్జన్ డాక్టర్ వెంకటేష్ తెలియజేశారు. ప్రజల్లో కుటుంబ నియంత్రణ ఆవశ్యకత గురించి అవగాహన కలిగించి, వారు ఈ అవకాశాన్ని వినియోగించు కొనేలా ప్రేరణ కలిగించి క్యాంపును విజయవంతం చేయడానికి, క్యాంపు నిర్వహణలో సహకరించిన అందరికీ జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ కే ప్రమోద్ కుమార్ అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మెడికల్ సూపరింటెండెంట్ డా.కృష్ణమూర్తి, డిప్యూటీ డిఎంఅండ్హెచ్ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, డా.రవిశంకర్, డాక్టర్ నరేష్ సిబ్బంది పాల్గొన్నారు

# అక్రమ ఇసుక రవాణాపై తాహసిల్దార్ కొరడా

**సూర్య ఎండపల్లి**




గత కొంతకాలంగా ఎండపల్లి మండల కేంద్రంగా కొనసాగుతున్న అక్రమ ఇసుక రవాణాపై తాసిల్దార్ ఎడ్ల అనిల్ కుమార్ కొరడా ఝులిపించారు. శుక్రవారం అంతర్గాం నుండి రాజారాంపల్లి మీదుగా పక్క మండలాలు వివిధ గ్రామాలకు అక్రమ రవాణా చేస్తున్న ట్రాక్టర్లను తాహసిల్దార్ అనిల్ కుమార్ ఆధ్వర్యంలో ఆర్ఐ అన్వేష్లు తనిఖీ చేసి అనుమతి పత్రాలను పరిశీలించారు. అనుమతి లేని రెండు ట్రాక్టర్లకు ప్రభుత్వ నిబంధూనల ప్రకారం జరిమానా విధించారు. ఈ సందర్భంగా తాహసిల్దార్ అనిల్ మాట్లాడుతూ అక్రమంగా ఇసుక రవాణా చేసినా నిల్వ చేసినా చట్ట ప్రకారం చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇందిరమ్మ ఇళ్ల పేరుతో అక్రమ ఇసుక రవాణా చేస్తే కఠిన చర్యలు తీసుకుంటామని అన్నారు.

# వైభవంగా గాయత్రి పరివార్ కలశ రథయాత్ర

**సూర్య, గొల్లపల్లి**



గొల్లపల్లి మండలం భీమ్ రాజ్ పల్లి, వెనుగు మట్ల, బొంకూర్, లోత్తునూర్, అబ్బాపురం, చిల్వా కోడూరు, గోవిందుపల్లి గ్రామంలో గాయత్రి పరివార్ జగిత్యాల శాఖ ఆధ్వర్యంలో చేపట్టిన కలశ రథ యాత్ర శోభాయమానంగా జరిగింది. గ్రామంలోని మహిళలు పెద్ద సంఖ్యలో మంగళహారతులతో ఎదురు వచ్చి కలశ రథానికి ఆహ్వానం పలికారు. గొల్లపల్లిలోని ముస్కు శామ్ సుందర్ రెడ్డి గార్డెన్లో నవంబర్ 29,30 తేదీలలో 108 కుండముల గాయత్రీ మహా యజ్ఞం నిర్వహిస్తున్నట్టు గ్రామస్తులకు తెలిపారు. యాగంలో పాల్గొనా లనుకునేవారు సంప్రదాయ వస్త్రధారణలో రావాలని సూచించారు. యాగం అనంతరం ఉచిత ప్రసాద వితరణ అన్నదాన కార్యక్రమం ఉంటుందని చెప్పారు. విశ్వశాంతి కోసం లోక కళ్యాణార్థం ఈ మహా యాగాన్ని అఖిల విశ్వ గాయత్రి పరివారం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహిస్తున్నట్టు వెల్లడిం చారు. ఈ కార్యక్రమంలో శ్రీ అభయాంజనేయ స్వామి ఆలయ కమిటీ చైర్మన్ బొమ్మన కుమార్, గాయత్రి పరివార నిర్వాహకులు కొక్కుల శివరాజం, బిజెపి సీనియర్ నేత ఏలేటి లింగారెడ్డి, ప్రజలు,పెద్దలు, యువకులు,మహిళలు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలిపిన రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని**



రామగుండంలో కొత్తగా 800 మెగావాట్ల థర్మల్ ప్లాంట్ నిర్మాణానికి ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన సందర్భంగా పురస్కరించుకొని శుక్రవారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, పీసీసీ చీఫ్ మహేష్ కుమార్‌తో పాటు ఇతర మంత్రులకు రామగుండం ప్రజల పక్షాన స్థానిక శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ కృతజ్ఞతలు తెలిపారు. రామగుండంలో కచ్చితంగా పవర్ ప్లాంట్ నిర్మించి తీరుతామని రాజ్ ఠాకూర్ భీష్మించడంతో ఎన్నో ఏళ్లుగా ఇక్కడి ప్రజలు ఎదురుచూస్తున్న పవర్ ప్రాజెక్ట్‌కు ప్రభుత్వం అనుమతి ఇచ్చింది. దీంతో రామగుండం నియోజకవర్గ ప్రజల్లో కొత్త ఆశలు చిగురించాయి. అనుకున్న విధంగా పవర్ ప్లాంట్‌కు కాంగ్రెస్ పెద్దలు ఆమోదం తెలపడంతో పేరు పేరునా సీఎం ఎనుముల రేవంత్ రెడ్డి, మంత్రి వర్గానికి కృతజ్ఞతలు తెలిపారు. కోట్లాది రూపాయల వ్యయంతో రామగుండం నియోజకవర్గంలో ఒక్కొక్కటిగా అభివృద్ధి పనులు చేపడుతున్నట్లు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లారు. అదేవిధంగా మరిన్ని నిధులతో ఈ ప్రాంతం అభివృద్ధి చేస్తామని ఇందుకు పూర్తి స్థాయిలో సహకరించాలని సీఎంను కోరినట్లు ఎమ్మెల్యే తెలిపారు. పారిశ్రామికంగా అభివృద్ధి చెందిన ఈ ప్రాంతంలో రామగుండం నగర పాలక ప్రాంతం సుందరీకరణలో భాగంగా విశామైన రోడ్లు, విద్యుత్ దీపాలు, మంచినీటి, డ్రైనేజీ, ట్రాన్స్‌పోర్ట్ సిస్టం ఇలా అభివృద్ధి పనులు శరవేగంగా జరుగు తున్నట్లు తెలిపారు. అనుకున్న సమయానికి ప్లాంటు పూర్తి అయితే స్థానికంగా ఉన్న నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు లభించడం జరుగుతుందని రాజ్ ఠాకూర్ చెప్పారు.

# ఉపాధి అవకాశాల పెంపునకు పటిష్ట చర్యలు

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లాలోని నిరుద్యోగుల కోసం ఉపాధి అవకాశాల పెంపులకు పట్టిష్ట చర్యలు చేపడుతున్నట్లు జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లాస్థాయి జాబ్ మేల నిర్వహణపై వివిధ కళాశాల యజమాన్యం, అధికారులతో ప్రత్యేక సమీక్ష సమావేశం నిర్వహించారు. టాస్క్ రీజినల్ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి జాబ్ మేళా నిర్వహించేందుకు ఏర్పాట్లు చేస్తున్నామని, వివిధ కంపెనీలు హాజరవుతాయని, షెడ్యూల్ ఖరారు కాగానే కళాశాలలకు సమాచారం అందిస్తామని తెలిపారు. టాస్క్ రీజినల్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులలో యువతకు ఉచితంగా నైపుణ్య శిక్షణ అందిస్తున్నట్లు తెలిపారు. మంథనిలో మరో టాస్క్ రీజినల్ సెంటర్ ఏర్పాటు చేసేందుకు చర్యలు చేపడుతున్నట్లు వివరించారు. ప్రతి కళాశాల నుండి డిగ్రీ పూర్తి చేసిన పూర్వ విద్యార్థులు ఫైనల్ ఇయర్ చదువుతున్న విద్యార్థులు జాబ్ మేళాకు హాజరయ్యే విధంగా కళాశాలకు ఒక కోఆర్డినేటర్‌ను నియమించాలని సూచించారు. యువతకు ఉపాధి అవకాశాలు మెరుగుపడటం చాలా ముఖ్యమని, ఈ అంశాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రైవేటు కళాశాలలు సహకారం అందించాలని కలెక్టర్ కోరారు. ఈ సమావేశంలో టాస్క్ సెంటర్ ఇంచార్జి కౌసల్య, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పంచాయితీ ఎన్నికలకు పటిష్ట బందోబస్తు

## - పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి

**సూర్య జూలపల్లి**



గ్రామ పంచాయితీ ఎన్నికలను శాంతియుతంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు పటిష్ట బందోబస్తు ఏర్పాట్లు చేస్తామని పెద్దపల్లి డిసిపి భూక్య రాంరెడ్డి అన్నారు. ఇటీవల పెద్దపల్లి డీసీపీగా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన ఆయన కమీషనరేట్ పరిధిలోని జూలపల్లి పోలీస్ స్టేషన్‌ను శుక్రవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన పోలీస్ స్టేషన్ పరిసరాలను, శిథిలావస్థకు చేరిన పోలీస్ క్వార్టర్లను, స్టేషన్ భవనాన్ని పరిశీలించారు. స్టేషన్ పరిధిలో నమోదు అవుతున్న, నమోదైన కేసుల వివరాలు, స్టేషన్ రికార్డులు తనిఖీ చేసి కేసుల దర్యాప్తు విషయంలో అధికారులు అలసత్వం వహించవద్దని, ప్రజా ఫిర్యాదులలో ఎటువంటి జాప్యం చేయకుండా బాధితుల పట్ల తక్షణమే స్పందించాలని, ప్రజలకు ఎల్లపుడు అందుబాటులో వుంటూ ప్రజల సమస్యలను తీర్చాలని సూచించారు. అనంతరం పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో పోలీస్ విభాగం పూర్తి స్థాయి సిద్ధతతో ముందుకు సాగాలని సూచించారు. నామినేషన్ల దశ నుండి ఫలితాల వరకు పూర్తిగా అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు. ఎన్నికల సమయంలో హింసాత్మక ఘటనలు జరగకుండా గతంలో కేసులు నమోదైన నేరస్తులు, రౌడీ షీటర్లు, అనుమానితులను ముందుగానే బైండోవర్ చేయాల్సిందిగా సూచించారు. ప్రతి పోలింగ్ కేంద్రంలో తగిన బందోబస్తు ఏర్పాటు చేసి సిద్ధంగా ఉంచాలని ఆయన పేర్కొన్నారు. గ్రామాల్లో అధికారులు నిరంతరం పర్యటిస్తూ స్థానిక ప్రజలతో సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఆయన వెంట ఎసిపి. గజ్జి కృష్ణ, సుల్తానాబాద్ సిఐ. సుబ్బారెడ్డి, ఏఎస్ఐ లక్ష్మీ నారాయణ, పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## రాష్ట్ర స్థాయి చెకుముఖి పోటీలకు ఎంపికైన మంథని విద్యార్థులు

**సూర్య మంథని**



పెద్దపల్లి జిల్లా మంథని పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయిలో నిర్వహించిన చెకుముఖి టాలెంట్ పోటీలలో ప్రతిభ చాటి రాష్ట్ర స్థాయి చెకుముఖి టాలెంట్ పరీక్షకు ఎంపికైనట్లు శుక్రవారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు డాక్టర్ జే. సురేష్ కుమార్ పేర్కొన్నారు. టెన్త్ విద్యార్థి ఎం.సాయి, 9వ తరగతి విద్యార్థి ఎం.చరణ్, 8వ తరగతి విద్యార్థి జీ.అభిరామ్‌లు ప్రథమ స్థానంలో నిలిచినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయ బృందం విద్యార్థులను ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించి మన పాఠశాలను ఉన్నత స్థితికి తీసుకురావాలని ఆకాంక్షించారు.

## పెద్దపల్లి మండలంలో నామినేషన్ వేసే కేంద్రాలు

**సూర్య - పెద్దపల్లి రూరల్**

పెద్దపెల్లి మండలంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే కేంద్రాలు గ్రామాల వారిగా అప్పన్నపేట గ్రామపంచాయతీ భవనంలో అప్పన్నపేట అభ్యర్థులు, భోజన్నపేట, చీకురాయి గ్రామాల అభ్యర్థులు చీకురాయి రైతు వేదికలో, బొంపల్లి కనగర్తి, కాపులపల్లి గ్రామాలకు చెందిన అభ్య ర్థులు రాంపల్లి గ్రామ పంచాయతీ భవనంలో, గౌరెడ్డి పేట, హనుమంతునిపేట, ముత్తారం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ముత్తారం గ్రామపంచాయతీ భవనంలో, కొత్తపల్లి మూలసాల గ్రామాలకు చెందిన అభ్యర్థులు కొత్తపల్లి రైతు వేదికలో, మారే డుగోండ, గుర్రంపల్లి, రాంపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాంపల్లి రైతు వేదికలో, పెద్దకల్వల, పెద్దబొంకూరు, నిమ్మనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు పెద్ద కలు వల గ్రామ పంచాయతీ భవనంలో, రాఘవపూర్, అందుగులపల్లె గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాఘవపూర్ రైతు వేదికలో నామినేషన్లు వేసేందుకు కేంద్రాలుగా కేటాయించారు.

## బదిలీపై వెళ్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులకు ఘన సన్మానం

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో 104 ఫిక్స్డ్ డే హెల్త్ సర్వీసెస్ స్కీం కింద సేవలు అందిస్తూ రామగుండం ప్రభుత్వ వైద్య కళాశాలకు, కరీంనగర్ ప్రభుత్వం మెడికల్ కాలేజీకి బదిలీపై వెళ్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగులను శుక్రవారం జిల్లా వైద్యశాఖ అధికారి డాక్టర్ బి.వాణిశ్రీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా డాక్టర్ వాణిశ్రీ మాట్లాడుతూ తక్కువ వేతనంతో ఎక్కువ బాధ్యతతో పనిచేసే జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అభివృద్ధికి కీలకంగా వ్యవహరించిన పనితీరును ప్రశంసించారు. బదిలీ అయిన స్థానంలో కూడా బాధ్యతాయుతంగా విధులు నిర్వహించాలని సూచించారు. అనంతరం టీఎన్జీవో సంఘం తరఫున వీరబోని శ్రీనివాస్ బదిలీపై వెళ్తున్న ఉద్యోగులను సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రోగ్రాం అధికారులు డాక్టర్ ఆర్.రాజమౌళి, డాక్టర్ బి.శ్రీరాములు, డాక్టర్ కె.వి.సుధాకర్ రెడ్డి, కార్యాలయ సిబ్బంది ఉమా మహేశ్వర్, వెంకటేశ్వర్లు, రమేష్, దయమని, సాలమ్మ, అజీమ్, ఉమాదేవి, ప్రదీప్, మహేందర్, రాజేష్, రవీందర్, అంజయ్య తదితరులు పాల్గొన్నారు.

## మహాత్మాజ్యోతిరావు పూలేకు ఎమ్మెల్యే నివాళులు

**సూర్య ఎలిగేడు**



ఎలిగేడు మండలం శివపల్లి గ్రామంలోని తన నివాసం వద్ద శుక్రవారం జ్యోతిరావు పూలె వర్ధంతిని సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాల వేసి పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మహాత్మ జ్యోతిరావు పూలే సేవలు మరువలేనివని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## పూలేకు భారతరత్న ఇవ్వాలి

### - జాతీయ బీసీ సంఘం నేషనల్ కో-అర్డినేటర్ స్వామి వివేక్ పటేల్

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిరావు పూలేకు దేశ అత్యున్నత పౌర పుర స్కారం భారతరత్న ఇవ్వాలని బీసీ జాతీయ సంఘం నేషనల్ కో-అర్డినేటర్ ఆకుల స్వామి వివేక్ పటేల్ డిమాండ్ చేశారు. పూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం పూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళిలార్పించారు. అనం తరం ఆయన మాట్లాడుతూ 8,9,10 తరగతుల పాఠ్య పుస్తకాల్లో పూలే, సావిత్రిబాయిపూలే జీవిత చరిత్రను పొందుపర్చాలన్నారు. బడుగు బలహీ నవర్గాల ఆశాజ్యోతి జ్యోతిరావు పూలే దేశంలో అంటరానితనం, కుల వ్యవ స్థ నిర్మూలనతో పాటు మహిళా ఉద్ధరణకు కృషిచేసి సమాజంలో సగభాగం ఐన మహిళలలు అభివృద్ధి చెందకుండా సమాజం అభివృద్ధి చెందదని ఆయన చెప్పారని గుర్తుచేశారు. అందరికి చదువు ముఖ్యమని బాలికలకు సైతం పాఠశాలలను నిర్మించారన్నారు. ఈ కార్యక్రమంలో కోమిటిపల్లి రాజేం దర్ నేత, బాలసాని నరేష్ గౌడ్ పాల్గొన్నారు.

## కాల్వ శ్రీరాంపూర్‌లో నామినేషన్‌ల పర్వం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**



కాల్వ శ్రీరాంపూర్ మండల కేంద్రంతో పాటు వివిధ గ్రామాలలో సర్పంచ్ లు, వార్డు సభ్యులుగా పోటీ చేసే అభ్యర్థులు గ్రామాలలో ఏర్పాటుచేసిన నామినేషన్ కేంద్రల వద్ద నామినేషన్లు దాఖలు చేశారు. శుక్రవారం మండలం ఏర్పాటు చేసిన 7 ప్లాస్టర్ నామినేషన్ కేంద్రాలలో సర్పంచ్ స్థానాలకు 35 మంది అభ్యర్థులు, వార్డు సభ్యులకు 54 మంది అభ్యర్థులు నామినేషన్ పత్రాలను దాఖలు చేసినట్లు అధికారులు తెలిపారు. గురువారం నుండి ప్రారంభమైన ఎన్నికల నామినేషన్‌లు శనివారంతో ముగియనున్నాయి. వాళ్ల పార్టీలు బలపరిచిన అభ్యర్థులు నామినేషన్లు దాఖలు చేయగా ఓటర్లను తమ వైపు తిప్పుకునే ప్రయత్నంలో నిమాగ్నమయ్యారు.

# రోడ్డు ప్రమాదంలో యువకుడి దుర్మరణం

## - అంత్యక్రియల్లో పాల్గొన్న ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి

**సూర్య, వీణవంక**

హైదరాబాద్‌లో జరిగిన ఘోర రోడ్డు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన వీణవంక మండలం ఘన్ముకుల గ్రామానికి చెందిన యువకుడు యశ్వంత్ చికిత్స పొందుతూ గురువారం కన్నుమూశాడు. ఈ విషాద ఘటన గ్రామంలో తీవ్ర దుఃఖాన్ని నింపింది. వివరాల మేరకు...బి.టెక్ పూర్తి చేసి, వైజాగ్‌లో రెండేళ్లు ఉద్యోగం చేసిన యశ్వంత్, మూడు నెలల క్రితమే హైదరాబాద్‌లోని విప్రో సంస్థలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగంలో చేరాడు. వారం రోజుల క్రితం అతను రాపిడో బైక్‌పై ఆఫీసుకు వెళ్తుండగా గచ్చిబౌలి ఫ్లై ఓవర్ పై అదుపు తప్పి



కిందపడ్డాడు. అదే సమయంలో వెనుక నుంచి వచ్చిన కారు యశ్వంత్‌పై నుంచి వెళ్లడంతో అతనికి తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వెంటనే ఓ ప్రైవేట్ ఆసుపత్రిలో చేర్చగా పరిస్థితి విషమించడంతో గురువారం మృతి చెందాడు. మృతుడు మంద రవీందర్ – సునీత దంపతుల కుమారుడు.

**- ఎమ్మెల్యే నివాళి...**

శుక్రవారం గ్రామంలో యశ్వంత్ అంత్యక్రియలు జరుగుతున్న విషయం తెలుసుకున్న హుజురాబాద్ ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అక్కడికి చేరుకున్నారు. ఆయన అంత్యక్రియల్లో పాల్గొని, మృతుడికి ఘన నివాళులు అర్పించారు. అంతేకాక యశ్వంత్ పాడెను మోసి కుటుంబ సభ్యులను ఓదార్చారు.

# జిల్లా కలెక్టర్ పమేళా సత్పతికి ప్రతిష్టాత్మక భరత్ గౌరవ్ అవార్డు

**సూర్య కరీంనగర్ ప్రతినిధి**




హైదరాబాద్ అవాసా హోటల్‌లో నిర్వహించిన కార్యక్రమంలో ప్రతిష్టాత్మక భరత్ గౌరవ్ అవార్డును కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేళా సత్పతికి జిష్ణు దేవ్ వర్మ, చిన్నజీయర్ స్వామి అందజేశారు. వారి ప్రజాసేవ,నిర్వాహణలో అత్యుత్తమ కృషిని గుర్తిస్తూ ఈ గౌరవం ప్రదానం చేయబడింది.

# గెలుపు లక్ష్యంగా పని చేయాలి...

## - పార్టీశ్రేణులకు ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి దిశానిర్దేశం

**సూర్య తిమ్మాపూర్**

పంచాయతీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పని చేయాలని మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు. శుక్రవారం ఎల్ఎండీ కాలనీలో జరిగిన పార్టీ ముఖ్యనాయకులతో సమావేశం నిర్వహించి గ్రామ పంచాయతీ ఎన్నికల్లో అనుసరించాల్సిన వ్యూహం, ప్రచార కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాల గురించి ప్రజలకు వివరించడం వంటి తదితర అంశాలపై ఆయన దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ పార్టీ నాయకులు, కార్యకర్తలు కలిసికట్టుగా పని చేస్తే గెలుపు సాధ్యమన్నారు.పట్టింపులకు పోకుండా



పంచాయతీల్లో పట్టు సాధించడంపైననే దృష్టి సారించడమే కాకుండా ఆ దిశగా కృషి చేయాలని ఆయన కోరారు. పార్టీ కోసం కష్టపడి పని చేసే నాయకులకు,కార్యకర్తలకు గుర్తింపు లభిస్తుందన్నారు. ప్రభుత్వ పథకాల గురించి, కాంగ్రెస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి ఇంటింటా విస్తృతంగా ప్రచారం చేయాలని ఆయన సూచించారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుధగోని లక్ష్మినారాయణ గౌడ్, తిమ్మాపూర్, గన్నేరవరం మండల పార్టీ అధ్యక్షులు బండారి రమేశ్, ముస్కు ఉపేందర్ రెడ్డి, పార్టీ నాయకులు మోరపల్లి రమణారెడ్డి, తుమ్మనపల్లి శ్రీనివాసరావు, శ్రీగిరి రంగారావు, గోపు మల్లారెడ్డి, శ్రీనాథ్ రెడ్డి, మామిడి అనిల్ కుమార్, ఎస్.కొండల్ రావు, కొత్త తిరుపతిరెడ్డి, గోగూరి నర్సింహారెడ్డి, పోలు రాము,రమేశ్, మాతంగి అనిల్, బొడ్డు సునిల్, రవీందర్ రావు, శ్రీధర్ రెడ్డి, ముద్దసాని శ్రీనివాస్ రెడ్డి, నాగిశెట్టి రాజయ్య, దూలం వీరస్వామి గౌడ్, ఒడ్నాల నర్సయ్య, కె.రాంప్రసాద్,బుర్ర శ్రీకాంత్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# చెక్ డ్యాం కూల్చివేత ఘటనపై జ్యుడిషియల్ ఎంక్వైరీ జరిపించాలి

## - జిల్లా కలెక్టర్‌కి వినతి పత్రాన్ని అందజేసిన మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలంలోని తనుగుల గ్రామ శివారులోని మానేరు నది పైన గల చెక్ డ్యాం ఇటీవల కూలిపోయిన నేపథ్యంలో కూల్చివేత ఘటనపై జ్యుడిషియల్ ఎంక్వైరీ జరిపించాలని జిల్లా కలెక్టర్ పమేల సత్పతికి మాజీ మంత్రి కరీంనగర్ ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతి పత్రాన్ని అందజేసినారు. వీరి వెంట హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు జీవి రామకృష్ణ, నగర అధ్యక్షులు చల్ల హరిశంకర్, మాజీ కార్పొరేటర్‌లు ఐలెందర్ యాదవ్, ఎడ్ల అశోక్, జంగిలి సాగర్, దుర్శేడ్ మాజీ ఉప సర్పంచ్ సుంకిశాల సంపత్ రావు, నాయకులు కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, మీడిదొడ్డి నవీన్, వోడ్నాల రాజు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చేతి చంద్రశేఖర్, రాజు, ఆరే రవి, నాయకురాలు గంటల రేణుక,పలువురు బిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

### శాతవాహన అర్థశాస్త్ర విభాగంలో

# "కృత్రిమ మేధస్సు"పై జాతీయ సదస్సు కరపత్రం ఆవిష్కరణ

**సూర్య కరీంనగర్**

శాతవాహన విశ్వవిద్యాలయ అర్థశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో 4,5 ఫిబ్రవరి 2025న "భారత ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు యొక్క ప్రభావం" అనే అంశంపై రెండు రోజుల జాతీయ స్థాయి సదస్సు కరపత్రమును విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య యు.ఉమేష్ కుమార్, రిజిస్ట్రార్ ఆచార్య రవికుమార్ జాస్తి,ఓ ఎస్ డి టు విసి డాక్టర్ హరికాంత్, పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్. సురేష్ కుమార్ విడుదల చేశారు. ప్రస్తుత పోటీ ప్రపంచంలో వివిధ



అంశాలపై కృత్రిమ మేధస్సు యొక్క ప్రభావం, భారత ఆర్థిక వ్యవస్థపై కృత్రిమ మేధస్సు ప్రభావం దాని యొక్క పర్యవసానాలు మొదలకు అంశాలపై వ్యాసాలను జాతీయస్థాయిలోని మేధావులు, అధ్యాపకులు, ఉపాధ్యాయులు, పరిశోధకులు, విద్యార్థులు డిసెంబర్ 30 లోపు పంపించాలని, వచ్చిన వ్యాసాలు అన్నింటిని క్రోడీకరించి ఉత్తమమైన వ్యాసాలను జర్నల్స్‌లో ప్రచురించడం జరుగుతుందని సదస్సు కన్వీనర్ అర్థశాస్త్ర విభాగాధిపతి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారి డాక్టర్ కోడూరీ శ్రీవాణి తెలిపారు.ఈ కార్యక్రమంలో సోషల్ సైన్సెస్ డీన్ ఆచార్య ఏం. వరప్రసాద్, విశ్వవిద్యాలయ ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరేపల్లి సుజాత, డాక్టర్ కే. పద్మావతి. డాక్టర్ ఉమేరా, డాక్టర్ సత్యనారాయణ, డాక్టర్ విద్యాసాగర్ పాల్గొన్నారు.

# బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో జ్యోతిబా పూలే వర్ధంతి

**సూర్య కరీంనగర్**



ముకరంపూర్ జ్యోతిబా పూలే మైదానంలో బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో మహాత్మ జ్యోతిబా పూలే వర్ధంతి కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ అణగారిన వర్గాల కోసం జీవితాన్ని అంకితం చేసిన మహాత్మ జ్యోతిబా పూలే, సావిత్రిబాయి పూలే ఆదిదంపతుల విగ్రహాలు మైదానంలో నెలకొల్పాలని పలుమార్లు మంత్రులు, జిల్లా కలెక్టర్, కమిషనర్‌లకు వినతిపత్రాలు సమర్పించామని తెలిపారు. కేశిపెద్ది శ్రీధర్ రాజు, జిల్లా అధ్యక్షులు నాగుల కనకయ్య గౌడ్, ప్రధాన కార్యదర్శి దొగ్గలి శ్రీధర్, విద్యార్థి సంఘం అధ్యక్షులు నా రాకేష్ చారి, మంతెన కిరణ్, ఎడ్ల సురేందర్, దుప్పట్పల్లి మురళి, ప్రజ్యోత్, తిరుపతి, రవీంద్ర చారి, గుమ్మడి శ్రీనివాస్, ఎ.మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# కుటుంబ నియంత్రణ శిబిరం ప్రారంభం

## - సద్వినియోగం చేసుకోవాలని కోరిన ఉప వైద్యాధికారి డాక్టర్ చందు

**సూర్య జమ్మికుంట**

తెలంగాణ రాష్ట్ర వైద్య ఆరోగ్యశాఖ నవంబర్ 21 నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ పక్షోత్సవాలను నిర్వహిస్తుంది, కరీంనగర్ జిల్లాలో శుక్రవారం నుండి డిసెంబర్ 4వ తేదీ వరకు కుటుంబ నియంత్రణ శిబిరాలను నిర్వహిస్తుంది దీంట్లో భాగంగా జమ్మికుంటలో నిర్వహిస్తున్న కుటుంబ నియంత్రణ శిబిరాన్ని డిప్యూటీ డిఎంహెచ్ డాక్టర్ చందు సంద ర్శించారు ఆపరేషన్ చేసుకోవడానికి వచ్చిన వ్యక్తులకు కోత కుట్టు లేని నాన్‌స్కాల్పెల్ వేసెక్టమీ ఆపరేషన్ పై అవగాహన కల్పించడంతోపాటు ఆప రేషన్ తర్వాత తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వారికి క్లుప్తంగా వివరించారు.శాశ్వత కుటుంబ నియంత్రణ పద్ధతులు పాటించడంలో పురుషులు ముందుండాలని సూచించారు అర్హులైన పురుషులు నవంబర్ 29 వ తేదీ డిసెంబర్ 1వ తేదీ రోజులలో జమ్మికుంట ప్రభుత్వ సివిల్ హాస్పిటల్, డిసెంబర్ 2,4 తేదీలలో హుజరాబాద్ ఏరియా హాస్పిటల్‌లో కుటుంబ నియంత్రణ ఆపరేషన్ చేసుకోగలరని ఇటువంటి కుటుంబ నియంత్రణ శిబిరాలను అర్హులైన పురుషులు సద్వినియోగం చేసుకోగలరని సూచించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ శ్రీకాంత్ రెడ్డి సూపరిండెంట్ సివిల్ హాస్పిటల్, మోహన్ రెడ్డి హెల్త్ ఎడ్యుకేటర్,సూపర్వైజర్ సదానందం,హెల్త్ అసిస్టెంట్ నరేందర్ తదితరులు పాల్గొన్నారు.



# ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం

**సూర్య, హుజురాబాద్**



సిఎం రేవంత్ రెడ్డిపై ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా శుక్రవారం హుజురాబాద్ పట్టణంలోని అంబేద్కర్ చౌరస్తా వద్ద కౌశిక్ రెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సిఎం స్థాయిలో ఉన్న వ్యక్తిపై ఇష్టం వచ్చిన రీతిలో ఎమ్మెల్యే కౌశిక్ రెడ్డి మాట్లాడడం సరికాదని అన్నారు. రేవంత్ రెడ్డి అంటే కౌశిక్ రెడ్డికి భయమని, అందుకే కళ్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ చేసే సమయంలో ముఖ్యమంత్రి ఫోటో లేకుండా చెక్కులు పంచుతున్నాడని అన్నారు. ఎమ్మెల్యే అధికార నివాసాన్ని తన పార్టీ ఆఫీసుగా మార్చుకొని ప్రోటోకాల్ తప్పుతున్న కౌశిక్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ తడాఖా ఏంటో చూపిస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలి

## - ఎన్నికల నియమావళి అమలులో ఉన్నందున 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి
## - జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

ఎన్నికల సమయంలో అక్రమ నగదు, మద్యం, ఆయుధాలు వంటి వాటిని తనిఖీ చేసి పట్టుకోవడానికి ఫ్లయింగ్ స్క్వాడ్‌లను నియమించడం జరిగిందని తెలిపారు. శుక్రవారం రోజున కలెక్టరేట్ ఆడిటోరియంలో ఎన్నికల విధులకు సంబంధించి 3 ఎస్.ఎస్.టి, 20 ఎఫ్.ఎస్.టి టీంలకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ బి. సత్యప్రసాద్ మాట్లాడుతూ ఎన్నికల నియమావళి ప్రకారం గ్రామ ప్రజలు 50 వేల లోపు నగదు మాత్రమే అనుమతి ఉన్నదని, 50 వేలకు పైబడి ఉన్న నగదు కు సంబంధిత పత్రాలు చూపించాల్సి ఉంటుందని తెలిపారు. ఎన్నికల సమయంలో ఎవరు ఏమి చేయాలి, ఏమి చేయకూడదు, స్పెషల్ టీమ్‌ల పాత్ర ఎలా ఉంటుందనే విషయాలపై వివరించారు. ఎన్నికలు నిష్పాక్షికంగా నిర్వహించడంలో ఈ బృందాల పాత్ర కీలకంగా ఉంటుందన్నారు. ప్రత్యేక బృందాల్లో తప్పనిసరిగా మెజిస్ట్రేట్ స్థాయి అధికారి ఒకరు, నలుగురు పోలీసు సిబ్బంది, అవసరమైతే కెమెరామెన్ / వెబ్‌క్యామ్ సామగ్రి, ప్రత్యేక వాహనం ఉంటాయి. ఎన్నికల అధికారులు, పోలీసులకు వచ్చే సమాచారం, పౌరులు చేసే ఫిర్యాదుల ఆధారంగా వీరి కార్యాచరణ ఉంటుంది. ఎన్నికల సందర్భంగా ఆయా పార్టీల నాయకులు పెట్టే ప్రలోభాలు, ఇచ్చే బహుమతులు, పంచే డబ్బులు, మద్యం



వంటి వాటిపై కూడా ఈ ప్రత్యేక ఫ్లయింగ్ స్కాడ్ బృందాలు దృష్టిసారించాలని సూచించారు. తమ గ్రామ పంచాయతీ పోలింగ్ కేంద్రాలు, బూత్‌లు, ఎన్నికల ఏర్పాట్లు, ప్రక్రియను వీరు పరిశీలిస్తారని, అవసరమైతే స్థానిక అధికారులకు సలహాలు, సూచనలు, ఆదేశాలు ఇస్తారని పేర్కొన్నారు. ఫ్లయింగ్ స్కాడ్‌ల విధి నిర్వహణ ఎప్పటికప్పుడు కెమెరాలో రికార్డు అవుతుందని, ఎన్నికల షెడ్యూల్ విడుదలైన నుంచి మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ అమలులోకి వచ్చిందని ఎం.సి.సి లో ఎఫ్.ఎస్.టి, వి.ఎస్.టిలు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ ఉల్లఘించిన వారిపై తీసుకున్న చర్యలపై రోజువారీ నివేదిక అందించేలా సిబ్బందికి సూచనలు చేశారు. జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ మాట్లాడుతూ ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు అప్రమత్తంగా ఉండాలని, వారిని జి.పి.ఎస్ ట్రాక్ సిస్టం ద్వారా నిరంతరాయంగా పరిశీలిస్తామని తెలిపారు. ఎటువంటి సంఘటనలు జరిగినా సీసీ కెమెరాల ద్వారా పర్యవేక్షిస్తామని తెలిపారు. ఎన్నికల నిర్వహణలో ఎన్నికల నిర్వహణలో భాగంగా మద్యం, లిక్కర్ తదితర వస్తువులు పట్టుబడ్డ సమయంలో ఫ్లయింగ్ స్క్వాడ్, సర్వేలెన్స్ వీడియో రికార్డ్ తప్పనిసరిగా చేయాలి తెలిపారు. రాజకీయ పార్టీల మీటింగ్స్, బ్యానర్లు మొదలైన సామాగ్రి పై వీడియో సర్వేలెన్స్ టీమ్ లు రికార్డు చేయాలని తెలిపారు. ఫ్లయింగ్ స్కాడ్ టీమ్ లు సీజ్ చేసిన నగదును కోర్టుకు సమర్పించాలని, ఎఫ్.ఐ.ఆర్ నమోదు కాని నగదును డిస్ట్రిక్ట్ గ్రీవెన్స్ సెల్‌కు సమర్పించాలని తెలిపారు. ఈ సెల్ తగిన ఆధారాలను పరిశీలించి నేరారోపణ లేకపోతే ఆ నగదు ను సంబంధిత వ్యక్తులకు అందజేస్తారు. రాజకీయ పార్టీ నాయకులు ప్రజలను ప్రలోబాలకు గురి చేయకుండా ప్రజలకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎక్కడైనా ఇంటి లోపల నగదు ఉంది అన్న సమాచారం అందిన వెంటనే ఇన్ కం ట్యాక్స్ అధికారులకు సమాచారం అందించాలని తెలిపారు. ప్రభుత్వ వాహనాలను కూడా చెక్ చేసే అధికారం ఉన్నదని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టర్ బి. సత్య ప్రసాద్, జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ లు కలిసి కలెక్టరేట్ ఆవరణలో ఫ్లయింగ్ స్కాడ్ వాహనాలను జెండా ఊపి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో లోకల్ బాడీస్ అదనపు కలెక్టర్ బి. రాజ గౌడ్, ఎక్స్పెండీచర్ అబ్జర్వర్ ఏం. మనోహర్, జిల్లా నోడల్ అధికారులు రఘువరన్, మదన్ మోహన్, బి.నరేష్, పి. నరేష్, రేవంత్, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ హరిణి, జిల్లా ఎన్నికల విభాగం, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# అన్నారం రోడ్డు బాగు చేయండి

## - ఇసుక లారీలతో ఇబ్బందులు - ధర్నాకు దిగిన మహిళలు
## - గ్రామ సమస్యలు పట్టించుకోని నాయకులు

**సూర్య - మానకొండూర్**

ఇసుక లారీలతో దుమ్ము,ధూళి చెలరేగి అనారోగ్యాల పాలవుతున్న ఎంత చెప్పినా వినకపోవడంతో ఇసుక లారీలకు అడ్డగించడం తప్ప పరిష్కారం కనిపించలేదని మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. శుక్రవారం మండలంలోని అన్నారం గ్రామంలోని మహిళలు రోడ్డుపై బఠాయించి ధర్నా చేపట్టారు. సుమారు 30 నిమిషాల పాటు ధర్నా చేపట్టగా సమాచారం అందుకున్న స్థానిక సిఐ సంజీవ్ సంఘటన స్థలాన్ని చేరుకొని సమస్యను పరిష్కరిస్తానని హామీ ఇవ్వడంతో మహిళలు ధర్నాను విరమించారు.



ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ నిత్యం వాహనాల రద్దీతో దుమ్ము,ధూళితో ఇబ్బందులు పడుతున్నామన్నారు. శీతాకాలం కావడంతో ఉదయాన్నే దుమ్మూ,ధూళి పీల్చుకోవడం ద్వారా వృద్ధులకు,పిల్లలకు శ్వాసకోశ వ్యాధులు, చెస్ట్, లంగ్స్ సమస్యలు వస్తున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు. తినే తిండిలో సైతం ధూళి పడుతుందని ఆవేదన చెందారు. గత కొన్ని రోజులుగా ఎంత చెప్పిన తగిన చర్యలు తీసుకోకపోవడంతో ధర్నాకు దిగమన్నారు. స్థానిక నాయకులు గ్రామ సమస్యలను పట్టించుకోవడం లేదన్నారు. కనీసం దుమ్ము ధూళి లేవకుండా నీళ్లు చల్లించే నాయకులు గ్రామంలో లేకపోవడం బాధాకరం అన్నారు. ఇప్పటికైనా స్థానిక ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ స్పందించి ఈ సమస్యను పరిష్కరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ

## - పాల్గొన్న అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే

**సూర్య కరీంనగర్**



మహిళా అభివృద్ధి,శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో కరీంనగర్ అర్బన్ మండలం కొత్తపల్లి సెక్టార్‌లోని రాజీవ్ గృహకల్ప అంగన్వాడీ కేంద్రంలో శుక్రవారం సభ నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి హాజరైన అడిషనల్ కలెక్టర్ అశ్విని తానాజీ వాకడే మాట్లాడుతూ మహిళలు,గర్భిణీలు,బాలింతలు తమ సమస్యలను శుక్రవారం సభలో నేరుగా విన్నవించుకోవచ్చని, హాజరు కావాలని సూచించారు. అంగన్వాడీ కేంద్రాల్లో ప్రాథమిక విద్యతో పాటు పిల్లల సృజనాత్మకత పెంపొందించే కార్యక్రమాలు జరుగుతున్నాయని, షుగర్ బోర్డుల ద్వారా ఆహారంలో చక్కెర వల్ల కలిగే అనారోగ్యంపై అవగాహన కల్పిస్తున్నట్లు తెలిపారు. డీఎంహెచ్ఓ డాక్టర్ వెంకటరమణ మాట్లాడుతూ 'ఆరోగ్య మహిళ' కార్యక్రమంలో మహిళలకు 50కి పైగా వైద్య పరీక్షలు ఉచితంగా అందుబాటులో ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో శ్రీమంతాలు, అన్నప్రాశన నిర్వహించారు. ఈ కార్యక్రమం లో డిడబ్ల్యూఓ సరస్వతి, సీడీపీఓ సబిత, ఐసీడీఎస్ అధికారిణి అరుణ, ఆరోగ్య సిబ్బంది, అంగన్వాడీ టీచర్లు, గర్భిణీలు, బాలింతలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

# శాతవాహన విశ్వవిద్యాలయంలో జ్యోతి బాపూలే వర్ధంతి వేడుకలు

**సూర్య కరీంనగర్**



శాతవాహన విశ్వవిద్యాలయం ఆర్ట్స్ కళాశాల సెమినార్ హాల్లో సామాజిక సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతి బాపూలే 135వ వర్ధంతి జరుపు కోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య సూరెపల్లి సుజాత పూలే చిత్రపటానికి పూలమాలలు వేసి అంజలి ఘటించారు. డా.లక్ష్మి నారా యణ,డా.యస్వంత్ రావు,అధ్యాపకులు, విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# శాతవాహన సైన్స్ కళాశాలలో జ్యోతిరావు పూలే వర్ధంతి

**సూర్య కరీంనగర్**

జాతీయ సేవా పథకం ఆధ్వర్యంలో సైన్స్ కళాశాల ప్రిన్సిపాల్ డా. ఎస్. రమాకాంత్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాట్లాడుతూ జ్యోతిభా పూలే సామాజిక సంస్కరణలు, సమానత్వం స్థాపనకు చేసిన నిరంతర కృషి, విద్యారంగానికి అందించిన విశిష్ట సేవలను గుర్తు చేసుకుంటూ విద్యార్థులు వారి జీవితాలను ఆశయంగా తీసుకొని ముందుకు వెళ్లాలని, అవగాహన పెంచుకోవాలని విశదీకరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కార్యక్రమ అధికారి డా.డి.విజయ్‌కుమార్, డా.ఏ.జేయంతి, డా.జోసఫ్,డా.కె.ప్రసాద్, డా. ఎస్.కిరణ్,డా.కె.రాజు, డా.రమేష్‌తోపాటు బోధన, బోధకేతర సిబ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి యస్.జి.ఎఫ్ రగ్బీ పోటీలకు ఎంపికైన పారమిత విద్యార్థిని

**సూర్య కరీంనగర్**



ఈ నెల 29/11/2025 నుండి 1/12/2025వ తేదీ వరకు తెలంగాణ పాఠశాల క్రీడా సమాఖ్య ఆద్వర్యంలో డోర్నకల్ మహబూబాద్ జిల్లాలో జరగనున్న 69వ తెలంగాణ రాష్ట్రస్థాయి అండర్-17(బాల బాలికల)రగ్బీ ఛాంపియన్ షిప్ పోటీలకు స్థానిక పద్మనగర్ పారమిత హెరిటేజ్ పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి జనగామ నీరవ్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు గోపీకృష్ణ తెలిపారు. అదేవిధంగా ఇటీవల స్థానిక అంబేద్కర్ స్టేడియంలో జరిగిన అండర్-17(బాల బాలికల) ఉమ్మడి జిల్లాస్థాయి ఎంపిక పోటీలలో జే.నీరవ్ అత్యంత ప్రతిభ కనబరిచి రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికయ్యాడు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థిని పాఠశాల చైర్మన్ డా.ఇ. ప్రసాదరావు, డైరెక్టర్స్ ప్రసూన,అనూకర్ రావు,రశ్మిత,రాకేశ్, వి.యు.యం.ప్రసాద్, కె.హన్మంతరావు, ప్రత్యేకంగా అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయుడు గోపికృష్ణ, సమన్వయ కర్తలు నాగరాజు, రాము మరియు వ్యాయామ ఉపాధ్యాయుడు సాజన్, రాజులు పాల్గొన్నారు.

# గ్రామ పాలన అధికారుల కార్యవర్గం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మండలంలోని గ్రామ పాలన అధికారుల నూతన కార్యవర్గ కమిటి ఎన్నిక ఏకగ్రీవంగా శుక్రవారం జరిగింది. అధ్య క్షులుగా బోల్ల రాజు (చెల్పూర్), ప్రధాన కార్యదర్శిగా పుట్ట విజయలక్ష్మి (రాంపూర్), ఉపాధ్యక్షులుగా నారాయణపురం రాజు (జిపిఓ), కోశాధికారిగా కొలకాని రాజు (సిర్సపల్లి), ఆర్గనైజర్ వేముల సరిత (హుజురాబాద్), సభ్యులుగా మేకల సునీత (కాట్రపల్లి), దొనికేన సుమలత (హుజురాబాద్), ఉడుత అనూష (ధర్మరాజు పల్లి), గడ్డం ప్రశాంత్ కుమార్ (కనుకుల గిద్ద), అంతడుపుల రాజు (పోతిరెడ్డి పేట), గోపి భాస్కర్ (సింగాపూర్), బైరి గణేష్ (జూపాక) లు ఎన్నుకోబడ్డారు. వీరి నియామక పత్రాన్ని తహశీల్దార్ జె.నరేందర్ అందజేశారు.

# 41 శుక్రవారాలుగా కొనసాగుతున్న అన్నప్రసాద వితరణ

**సూర్య, వీణవంక**



వీణవంక మండలం మల్లా రెడ్డిపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయంలో గత 41 శుక్రవారాలుగా అన్నప్రసాద వితరణ కార్యక్రమం కొనసాగుతుంది. శుక్రవారం మల్లా రెడ్డిపల్లి గ్రామంలోని అయ్యప్ప దీక్ష స్వాములు బండారి రవి స్వామి, కర్రె లింగయ్య స్వామి,శనిగరపు సదయ్య స్వామిలు అన్న ప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అమ్మ ఫౌండేషన్ మల్లా రెడ్డిపల్లి వ్యవస్థాపక అధ్యక్షులు గోనెల సమ్మన్న ముదిరాజ్,సభ్యులు గోనెల అఖిల్,ముద్దసాని కుమారస్వామి,గోనెల అరవింద్,సాయి,బండారి మల్లయ్య, నిమ్మల సదయ్య,రాయణవేణి సాత్విక్,దరిపెల్లి మురళి,రాజోజుల ఓంకారాచారి,బండారి సందిప్,కర్రె స్వామి, కర్రె రాజయ్య,కర్రె లింగయ్య, రాయణవేణి రాజు, కొలిపాక ఎల్లయ్య, భగవత్ బంధువులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# మహాత్మానగర్‌లో ఎమ్మెల్యే మార్నింగ్ వాక్

## - ప్రజల సమస్యలపై సమీక్ష

**సూర్య తిమ్మాపూర్**



తిమ్మాపూర్ మండలం మహాత్మా నగర్‌లో శుక్రవారం ఉదయం మార్నింగ్ వాక్‌లో భాగంగా మానకొండూర్ ఎమ్మెల్యే డా. కవ్వంపల్లి సత్యనారాయణ పలు వార్డులు సందర్శించారు. ప్రజలను నేరుగా కలుసుకుని వారి సమస్యలను తెలుసుకున్నారు. ప్రధానంగా వీధి కుక్కల సమస్యతో ఇబ్బందులు ఎదురవుతున్నట్టు స్థానికులు వివరించడంతో, ఎమ్మెల్యే వెంటనే స్పందించి సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. సమస్యను నియంత్రించేందుకు తక్షణ చర్యలు తీసుకోవాలని సూచించారు. అలాగే మిషన్ భగీరథ కార్యాలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే, సిబ్బంది ఎదుర్కొంటున్న సమస్యలను తెలుసుకుని అవసరమైన సహాయంపై భరోసా ఇచ్చారు. ఆయన వెంట స్థానిక నాయకులు కార్యకర్తలు ఉన్నారు.

# తనుగుల చెక్‌డ్యామ్ పేలుడు ఘటనపై జ్యూడిషియల్ ఎంక్వైరీ జరిపించాలి

## - మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్

**సూర్య, కరీంనగర్**

జమ్మికుంట మండలం తనుగుల చెక్‌డ్యామ్ పేలుడు ఘటనపై బాధ్యులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని కోరుతూ, బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేలా సత్పతిని మాజీమంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్ వినతిపత్రం సమర్పించారు. పేలుడు ప్రమాదవశాత్తు కాదని, కావాలనే చెక్‌డ్యామ్‌ను ధ్వంసం చేసిన ఆనవాళ్లు ఉన్నాయని గంగుల ఆరోపించారు. డీఈ పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదు ఎఫ్ఐఆర్‌గా మారినప్పటికీ, కేసులో పురోగతి లేకపోవడం బాధాకరమన్నారు. ఫోరెన్సిక్ నివేదికను బహిర్గతం చేయాలని డిమాండ్ చేశారు.త్వరలోనే బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్, మాజీ మంత్రి హరీశ్ రావుతో కలిసి రాష్ట్ర డిజిపి, అవసరమైతే కేంద్ర హోంశాఖ మంత్రిని కలిసి ఫిర్యాదు చేస్తామని గంగుల తెలిపారు.చెక్‌డ్యాంలు రాష్ట్ర సంపద అని, ఇసుక మాఫియా కోసం వాటిని పేల్చివేయడం అత్యంత పెద్ద నేరమని హెచ్చరించారు. తమ ప్రభుత్వ హయాంలో క్షేత్రస్థాయిలో అభివృద్ధి కోసం చెక్‌డ్యాంల నిర్మాణం చేపట్టగా, ఇప్పుడు పేలుళ్లే జరుగుతున్నాయని విమర్శించారు.ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి కూడా ఈ ఘటన కావాలనే జరిగిందని స్థానికుల వాంగ్మూలాలు, వీడియోలు స్పష్టమైన ఆధారాలని చెప్పారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, హుజూరాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి, మాజీ ఎమ్మెల్సీ నారదాసు లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణ, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, మాజీ కార్పొరేటర్లు ఐలేందర్ యాదవ్, ఎడ్ల అశోక్, జంగిలి సాగర్, నేతలు సుంకిశాల సంపత్ రావు, కర్ర సూర్య శేఖర్, నేతి రవివర్మ, మీసిడొడ్డి నవీన్, వోడ్నాల రాజు, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, చేతి చంద్రశేఖర్, రాజు, ఆరే రవి, గంటల రేణుక పాల్గొన్నారు.




# పల్లె పోరు షెడ్యూల్‌తో ప్రచారానికి వారం గడువు మాత్రమే...

## - మండలంలో ఆశావహుల్లో ఆందోళన...

**సూర్య, శంకరపట్నం**

మండల పరిధిలో పల్లెపోరు రెండో విడత గ్రామపంచాయతీ ఎన్నికల ప్రక్రియ వేగం అందుకుంది. ఈ నెల 30వ తేదీ నుంచి నామినేషన్ల స్వీకరణ ప్రారంభమవుతుందని అధికారులు తెలిపారు. డిసెంబర్ 6న నామినేషన్ల పరిశీలన, తుది జాబితా, గుర్తుల ప్రకటన జరగనుంది. అనంతరం డిసెంబరు 14న పోలింగ్ నిర్వహించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఎన్నికల కమిషన్ విడుదల చేసిన షెడ్యూల్ ప్రకారం తుది జాబితా ప్రకటించిన తర్వాత ప్రచారానికి కేవలం వారం రోజులు మాత్రమే సమయం లభించనుండటంతో అభ్యర్థుల్లో ఆందోళన వ్యక్తమవుతోంది. సర్పంచ్, వార్డు సభ్యుల స్థానాలకు నామపత్రాల ఉపసంహరణ పూర్తైన తరువాతే అసలు పోటీదారుల స్పష్టత వస్తుంది. ఈ దశలో రెబల్స్ సమస్యలు, అంతర్గత రాజకీయ సమీకరణాలు, అభ్యర్థుల ఉప సంహరణ వంటి అంశాలపై పార్టీ శ్రేణులు దృష్టి పెట్టాల్సిన పరిస్థితి ఉంది. ఇలాంటి నేపథ్యంలో ప్రచారానికి తక్కువ సమయం ఉండటంతో వ్యూహాల రూపకల్పన, మద్దతు సంపాదన, టీమ్ ఏర్పాటు వంటి పనులపై ఒత్తిడి పెరిగింది. ఇప్పటికే గ్రామాల్లో ఎన్నికల హడావిడి మొదలైనప్పటికీ అధికారిక ప్రచారం వారం రోజులు మాత్రమే ఉండటంతో స్థానిక రాజకీయాల్లో తీవ్ర చర్చకు దారితీస్తోంది. చాలా మంది ఆశావహులు ఈసారి ప్రచారానికి సమయం సరిపోవడం లేదని భావిస్తూ వ్యూహాలను పునః పరిశీలిస్తున్నారు.




# నగర వ్యాప్తంగా వీధి దీపాల నిర్వాహణను మరింత మెరుగు పరచాలి

## - నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్

**సూర్య, కరీంనగర్**



విలీన గ్రామాల డివిజన్లతో పాటు నగర వ్యాప్తంగా వీధి దీపాల నిర్వాహణను మరింత మెరుగు పరచాలని నగరపాలక సంస్థ కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ అన్నారు. కరీంనగర్ నగరపాలక సంస్థ కార్యాలయంలో గురువారం రోజు ఇంజనీరింగ్ అధికారులతో సమీక్షా సమావేశం జరిగింది. ఈ సమావేశంలో వీధి దీపాల నిర్వాహణ, వాటి సమస్యలు, నగరపాలక సంస్థ కు చెందిన విద్యుత్ మీటర్ల పనితీరు, వాటి చార్జీలు, బిల్లుల చెల్లింపులు, ఆటోమేటిక్ ఆన్ ఆఫ్ బటన్స్ పనితీరు తదితర అంశాలపై సుదీర్ఘంగా చర్చించారు. ఏఈ డీఈ ల వారిగా నగరపాలక సంస్థ వీధి దీపాల నిర్వాహణ, సమస్యల పై వివరాలు అడిగి తెలుసుకొని... పలు సూచనలు చేస్తూ... ఆదేశాలు జారీ చేశారు. ఈ సంధర్భంగా కమీషనర్ ప్రఫూల్ దేశాయ్ మాట్లాడుతూ.... నగర వ్యాప్తంగా వీధి దీపాలు సక్రమంగా వెలిగేలా తగిన చర్యలు తీస్కోవాలన్నారు. వాటి నిర్వాహణలో ఎలాంటి సమస్యలు రాకుండ చూడాలని.... వెలగని చోట లైట్స్ వెలిగేలా చర్యలు తీస్కోవాలన్నారు. స్ట్రీట్ లైట్స్ కోసం టెండర్ ప్రక్రియ పూర్తైన వాటి మెటీరియల్స్ త్వరగా తెప్పించేలా చర్యలు తీస్కోవాలని... అవసరమున్న చోట లైట్స్ ఏర్పాటు చేయాలన్నారు. అవసరాన్ని బట్టి లైట్స్ తెప్పించేందుకు టెండర్ పిలవాలని అన్నారు. అంతే కాకుండా ఏఈ డిఈలు నగర వ్యాప్తంగా ఉన్న నగరపాలక సంస్థ కు చెందిన విద్యుత్ మీటర్ల పనితీరు పై తనిఖీలు చేపట్టాలని....ఏఈలు డీఈలు రీ కన్సెలేట్ సర్వే ద్వారా వెరిఫికేషన్ చేసేలా చర్యలు తీస్కోవాలని ఆదేశించారు.ఈ సమావేశంలో ఈఈలు సంజీవ్ కుమార్, శివానంధం, డీఈలు లచ్చిరెడ్డి, దేవేందర్, అరుణ్, ఓం ప్రకాష్, వెంకటేశ్వర్లు, అయూబ్ ఖాన్, ఏఈలు పాల్గొన్నారు.

# జిల్లెల్ల చెక్ పోస్ట్ ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి.గితే.

**సూర్య, తంగళ్లపల్లి**

గ్రామపంచాయతి ఎన్నికల సందర్భంగా జిల్లెల్ల వద్ద ఏర్పాటు చేసిన చెక్ పోస్ట్ ను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా ఎస్పీ మహేష్ బి. గితే.వాహన తనిఖీలు చేసి నమోదు చేసిన రిజిస్టర్‌ను పరిశీలిం చడంతో పాటు,ప్రత్యక్షంగా పోలీస్ సిబ్బంది వాహా నాలు తనిఖీలు చేస్తున్న తీరును క్షేత్ర స్థాయిలో పరిశీలిం చారు. తనిఖీల సమయంలో సిబ్బంది అప్రమత్తంగా వ్యవహరించడంతో పాటు, వాహా నాలను క్షుణ్ణ ముగా తనిఖీ చేసి అక్రమ నగదు, మద్యం రవాణాను అరికట్టాలని సూచించారు.ఓటర్లను ప్రలోభ పెట్టడానికి డబ్బులు, మద్యం, ఇతర విలువైన వస్తువులు తీసుకొని వెళ్తున్నట్లు సమాచారం ఉంటే పోలీస్ స్టేషన్ వారికి సమాచారం అందించాలని సూచించారు.శాంతిభద్రతలకు విఘాతం కలిగించే చర్యలకు ఎవరైనా పాల్పడితే వారిపై ఎన్నికల నియమావళి ప్రకారం ప్రకారం చట్ట రీత్యా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఎస్పీ వెంట సి.ఐ మొగిలి,చెక్ పోస్ట్ సిబ్బంది ఉన్నారు.





# భీమన్న ఆలయంలో భక్తుల రద్దీ

**సూర్య, వేములవాడ**

వేములవాడ శ్రీ రాజరాజేశ్వర స్వామి అనుబంధ ఆలయమైన భీమేశ్వరాలయంలో శుక్రవారం భక్తుల రద్దీ నెలకొంది. అధిక సంఖ్యలో భక్తులు స్వామి దర్శనంకు ఆలయంకు విచ్చేశారు. స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించుకున్నారు. కోడెమొక్కులు,అన్నపూజలు, అభిషేకాలు చెల్లించుకున్నారు. భక్తులకు ఇబ్బందులు కలగకుండా చర్యలు చేపట్టారు.



# ఎన్నికల ప్రచార ఖర్చులు పకడ్బందీగా నమోదు చేయాలి

## - ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్

**సూర్య, రాజన్న సిరిసిల్ల**

గ్రామ పంచాయతీ ఎన్నికల ప్రచారం కోసం అభ్యర్థులు చేసే ఖర్చును పకడ్బందీగా నమోదు చేయాలని ఇంచార్జి కలెక్టర్, జిల్లా ఎన్నికల అధికారి గరిమ అగ్రవాల్ ఆదేశించారు.గ్రామ పంచాయతీ ఎన్నికల నేపథ్యంలో సర్పంచ్, వార్డు సభ్యులు ప్రచారంలో భాగంగా చేసే వ్యయం వివరాల నమోదు పై శుక్రవారం జిల్లా సమీకృత కార్యాలయాల సముదాయంలో సహాయ వ్యయ పరిశీలకులకు (ఏ. ఈ. ఓ)లకు శిక్షణ ఇవ్వగా, ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, వ్యయ పరిశీలకులు రాజ్ కుమార్, నోడల్ అధికారి శేషాద్రి తో కలిసి మాట్లాడారు.ఎన్నికల్లో వ్యయ పర్యవేక్షణ ఎంతో ముఖ్యమని స్పష్టం చేశారు. అభ్యర్థులు ఖర్చు విషయమై రిజిస్టర్లు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతి సర్పంచ్, వార్డు సభ్యులు ఈ ఎన్నికల వ్యయం కోసం ప్రత్యేక బ్యాంక్ ఖాతా ఓపెన్ చేయాలని, 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 2,50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ సర్పంచ్ అభ్యర్థి వ్యయ పరిమితి రూ.1,50,000 అని వెల్లడించారు. అలాగే 5 వేల కంటే ఎక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ. 50,000 అని, 5 వేల కంటే తక్కువ జనాభా ఉన్న గ్రామ పంచాయతీ వార్డు అభ్యర్థి వ్యయ పరిమితి రూ.30,000 అని తెలిపారు. రూ. 50 వేల కంటే ఎక్కువ నగదు తీసుకువెళ్ళవద్దని వెల్లడించారు. ప్రతి అభ్యర్థికి సంబంధించిన రిజిస్టర్ నిర్వహించాలని ఆదేశించారు.శిక్షణలో డీపీఓ షరీఫుద్దిన్ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనకు విద్యార్థి ఎంపిక

**సూర్య, తిమ్మాపూర్**

ఎల్.ఎం.డి కాలనీ ఉన్నత పాఠశాల విద్యార్థి కే. శివ సాయి జిల్లా స్థాయి వైజ్ఞానిక ప్రదర్శనలో పాల్గొనడానికి ఎంపికయ్యాడు. స్థానిక ఉన్నత పాఠశాలలో 8వ తరగతి చదువుతున్న శివ సాయి రూపొందించిన 'స్పీడ్ బ్రేకర్ సౌండ్ సిస్టం' ప్రాజెక్ట్ మండల స్థాయిలో ఉత్తమ ప్రతిభ కనబర్చి జిల్లా స్థాయికి అర్హత సాధించాడు. కరీంనగర్‌లో జరిగే జిల్లా స్థాయి విజ్ఞాన ప్రదర్శనకు బయలుదేరుతున్న శివ సాయి కి పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు పరంకుశం శ్రీనివాస్, ఉపాధ్యాయులు ముంతాజ్ ఫాతిమా, భాస్కర్ రెడ్డి, పి.డి. బన్సీలాల్, మురళీకృష్ణ, సంపత్ తదితరులు శుభాకాంక్షలు తెలుపుతూ అభినందనలు తెలిపారు.



# శంకరపట్నంలో రోడ్డు ప్రమాదాల పెరుగుదలపై ఆందోళన

## - డిఫెన్స్ డ్రైవింగ్ పాటించాలని ఎస్ఐ సూచనలు

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండల పరిధిలో ఇటీవల రోజువారీగా రోడ్డు ప్రమాదాలు పెరుగుతుం డటంతో ప్రజల్లో ఆందోళన నెలకొంది. అధిక వేగం, అజాగ్రత్త, ట్రాఫిక్ నియమాల పట్ల నిర్లక్ష్యం కారణంగా మృతుల సంఖ్య పెరుగు తుండగా, పలువురు తీవ్ర గాయాలతో ఆసుపత్రుల్లో చికిత్స పొందుతున్నారు. రోడ్డు ప్రమాదాల్లో 80 శాతం మానవ తప్పిదాల వల్లే జరుగుతున్నాయని ఎస్ఐ శేఖర్ రెడ్డి వెల్లడిం చారు. డిఫెన్స్ డ్రైవింగ్ అలవాటు చేసుకుంటే ప్రమాదాలను గణనీయంగా తగ్గించవచ్చని పోలీసులు, నిపుణులు సూచిస్తున్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ వాహనదారులు అతి వేగంతో ప్రయాణించడం మానుకోవాలని, కార్లు, భారీ వాహనాలు నడిపేవారు సీటు బెల్ట్ తప్పనిసరిగా ధరించాల్సిందిగా సూచించారు. ద్విచక్ర వాహనదారులు నాణ్యమైన ఐఎస్ఐ మార్క్ హెల్మెట్ ఉపయోగించడం జీవరక్షకమని పేర్కొన్నారు. సైడ్ మిర్రర్లు చూసుకుంటూ వాహనాలు నడపడం, కాలనీల నుంచి ప్రధాన రహదారులకు వస్తున్నప్పుడు నెమ్మదిగా కదలడం అత్యవసరమని తెలిపారు. యూ టర్న్ తీసుకునే సమయంలో ఇండికేటర్లు వాడితే వెనుక వాహనాలు అప్రమత్తమవు తాయని, రోడ్డుపై ఎడమ వైపునే డ్రైవింగ్ చేయడం మంచిదని సూచించారు. ద్విచక్ర వాహనాలపై ముగ్గురు లేదా అంతకంటే ఎక్కువ మంది ప్రయాణించడం ప్రమాదకరమని స్పష్టం చేశారు.




రోడ్డుపై గుర్తులు, వేగ నియంత్రణ సూచికలు, వేగ నిరోధకాలను ఖచ్చితంగా పాటించాలని సూచించారు. డిఫెన్స్ డ్రైవింగ్ అనేది కేవలం జాగ్రత్తల సమాహారం కాదని, " నా వల్ల ఎవరికి ప్రమాదం జరగకూడదు% ఎవరివల్ల నేను ప్రమాదానికి గురికాకూడదు " అనే బాధ్యతతో వాహనం నడపడమే దాని అసలు ఉద్దేశమని నిపుణులు తెలిపారు. ముందున్న వాహనాల వేగాన్ని గమనించడం, సురక్షిత దూరం పాటించడం వంటి పద్ధతులు ప్రమా దాలను గణనీయంగా తగ్గిస్తాయని చెప్పారు. 18 ఏళ్లు పై బడిన, అవసరమైన అర్హతలున్న వారే వాహనాలు నడపాలని సూచించారు.

## మృతుడి కుటుంబానికి రూ. 40 వేల ఆర్థిక సహాయం

**సూర్య, శంకరపట్నం**



శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన తోట మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, ఆయన కుటుంబానికి నాగార్జున డైరీ యాజమాన్యం ఆర్థిక సహాయాన్ని అందించింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జన శ్రీ యోజన కింద రూ. 40,000ను డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి డైరీ చేపడుతున్న పథకాలు వివరించారు. డైరీ రైతు కుటుంబాలకు కళ్యాణ లక్ష్మి కానుకగా రూ. 10,116, ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రూ. 40,000, పాడి పశువు మృతి చెందినప్పుడు ప్రత్యేక సహాయం అందిస్తామని తెలిపారు. ఈకార్యక్రమంలో సిఎం గునుకుల మల్లారెడ్డి, రూట్ సూపర్ వైజర్ బొడిగే నరేష్, ఏజెంట్ మందాటి రాజిరెడ్డి, పాడి రైతులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి.

### - ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల పట్టణం లో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, వివిధ కారణాలతో నిలిచిపోయిన పనుల విషయంలో టెండర్ రద్దు చేసి,ఇతర ప్రాంతాల్లో అట్టి నిధులు కేటాయించాలని అన్నారు. ప్రాధాన్యత ను బట్టి నూతన అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డి ఈ ఆనంద్, వరుణ్, ఎ ఈ లు అనిల్,లక్ష్మీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బ్యాంకులందించే రుణాలతో వీధి వ్యాపారులు లబ్ది పొందాలి

### - మెప్మా పిడి స్వరూప రాణి

**సూర్య, హుజురాబాద్**



పట్టణాల్లో, గ్రామాల్లో చిన్నచిన్న వ్యాపారం చేసుకునే వీధి వ్యాపారస్తులు బ్యాంకులు అందించే రుణాలతో లబ్ది పొందాలని డిఆర్డిఏ ప్రాజెక్టు డైరెక్టర్ స్వరూప రాణి అన్నారు. శుక్రవారం హుజురాబాద్ మున్సిపల్ కార్యాలయ సమావేశ మందిరంలో ఆర్పీలతో ప్రత్యేక సమావేశం జరిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ మెప్మాలో ఉన్న ఆర్పీలు ప్రతి సంఘానికి రుణాలు ఇప్పించాలని, రుణాలు తీసుకున్న వీధి వ్యాపారస్తులు రుణాల వల్ల ప్రయోజనం పొందుతున్నారా పరిశీలించాలన్నారు. పాత సంఘాలతో పాటు కొత్త సంఘాలను ఏర్పాటు చేయాలని, వీధి విక్రయదారులకు పిఎమ్‌స్వనిధి నిధి ద్వారా రుణాలు పెంచి వాటిని వారు ఎప్పటికప్పుడు చెల్లించే విధంగా పర్యవేక్షించాలని అన్నారు. హుజురాబాద్ ప్రాంతంలో ఎక్కువ మంది వీధి వ్యాపారస్తులు లబ్ది పొందేలా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ కేంసారపు సమ్మయ్య, డిఎంసి శ్రీవాణి, శ్రీనిధి మేనేజర్ అనిల్, టియంసి మల్లీశ్వరి, సిఎల్ఆర్పీ లు రమా దేవి, స్వరూప, టిఎల్ఎఫ్ ఆర్పీ అరుణ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలో చేరిన మాజీ సర్పంచులు

**సూర్య - కథలాపూర్**

మండలంలోని తాండ్రియాల,గంబీర్ పూర్ మాజీ సర్పంచులు గడీల గంగప్రసాద్, గుంటుక మనోహర్ లు శుక్రవారం వేములవాడ నియోజక వర్గ ఇంచార్జి చెన్నమనేని వికాస్ రావ్ ఆధ్వర్యంలో చేరారు.ఈ సందర్భంగా వికాస్ రావు మాట్లాడుతూ బిజెపితోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని, ప్రజలు బిజెపి వైపే చూస్తున్నారని అన్నారు.ఈ సర్పంచి ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరచిన సర్పంచి అభ్యర్థులనే గెలిపించాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా ఉపాధ్యక్షుడు రాచమడుగు వెంకటేశ్వర రావు,కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి,నాయకులు పిడుగు ఆనంద రెడ్డి, బద్ది సత్యం, జలందర్,తిరుపతి, గంగ మల్లయ్య, సాయి రెడ్డి,రాజేష్ తదితరులు ఉన్నారు.



## మంత్రికి ఘన స్వాగతం పలికిన ఒగ్గు కళాకారులు

**ఎండపల్లి సూర్య**



ఎండపల్లి మండల కేంద్రంలోని పర్వతాల మల్లన్న ఆలయానికి ఉత్సవాల సందర్భంగా శుక్రవారం ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ శాఖ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్ కు దేవస్థాన కమిటీ సభ్యులు, పురోహితులు ఒగ్గు కళాకారులతో ఘన స్వాగతం పలికారు. అనంతరం మల్లన్న స్వామిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.స్వామివారిని దర్శించుకుని ప్రాంత ప్రజల అభివృద్ధి, క్షేమం కోసం ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ పరిసరాల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను కూడా మంత్రి పరిశీలించి ఆలయానికి కావాల్సిన విధులను కేటాయిస్తానని మంత్రి హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు తాటిపర్తి శైలేందర్ రెడ్డి,నాయకులు మద్దుల గోపాల్ రెడ్డి,ప్యాక్స్ చైర్మన్ గూడ రాంరెడ్డి మొహమ్మద్ అఖీ,కందికట్ల రాజేశం పొట్లపల్లి సత్యనారాయణ రావు,తోడేటి బాల్లింగ్ గౌడ్,, మంతెన సర్పయ్య,మంతెన లక్ష్మణ్,దేవి రవీందర్,భూసరపు అశోక్ గౌడ్,నస్పూరి మల్లేష్ రఘు వర్ధన్,ముష్కు రాజేశ్వర్ రెడ్డి,తీపిరెడ్డి రాజేశ్వర్ రెడ్డి,ప్రశాంత్,నరేష్ ఆలయ కమిటీ సభ్యులు, ఒగ్గు కళాకారులు,కాంగ్రెస్ కార్యకర్తలు,భక్తులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ జిల్లా నూతన అధ్యక్షునికి శుభాకాంక్షలు తెలిపిన ఎమ్మెల్యే సంజయ్ కుమార్

**సూర్య జగిత్యాల**



కాంగ్రెస్ పార్టీ జగిత్యాల జిల్లా నూతన అధ్యక్షునిగా బాధ్యతలు తీసుకున్న గాజంగి నందయ్యకు జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సంజయ్ కుమార్ పుష్ప గుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. జిల్లా నూతన అధ్యక్షుడు నందయ్య శుక్రవారం ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని ఆయన నివాసం లో మర్యాదపూర్వకంగా కలిశారు.ఈ సందర్భంగా జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నందయ్య కి హార్దిక శుభాకాంక్షలు తెలిపారు ఎమ్మెల్యే.

## ఎమ్మెల్యే సంజయ్ కుమార్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన ఆర్ ఎం ఓ.

**సూర్య జగిత్యాల**



జగిత్యాల ప్రభుత్వ జనరల్ హాస్పిటల్ సివిల్ సర్జన్ ఆర్ ఎం ఓ గా నూతనంగా నియామకం అయిన డా.ప్రమీల జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్ ని మర్యాదపూర్వకంగా కలిశారు. శుక్రవారం ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కలిసి పుష్ప గుచ్ఛాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో సివిల్ అసిస్టెంట్ సర్జన్ ఆర్ ఎం ఓ డా.గీతిక ఉన్నారు.

## సారంగాపూర్ మండలంలో 5 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు

### - ఎంపీడీవో సలీం

**సూర్య సారంగాపూర్**



గ్రామపంచాయతీ సాధారణ ఎన్నికల్లో భాగంగా సారంగాపూర్ మండలంలో 5 నామినేషన్ కేంద్రాలు ఏర్పాటు చేసినట్లు సారంగాపూర్ ఎంపీడీవో సలీం తెలిపారు.రెండవ విడత గ్రామ పంచాయతీ ఎన్నికల్లో సారంగాపూర్ నామినేషన్ కేంద్రంలో సారంగాపూర్, బట్టపల్లి,పోతారం,నాయకపు గూడెం గ్రామాల ఎన్నికల్లో పోటీ చేశా3 అభ్యర్థులకు కేటాయించినట్లు తెలిపారు.అలాగే లక్ష్మీదేవి పల్లి గ్రామ నామినేషన్ కేంద్రంలో లక్ష్మీదేవి పల్లి,ధర్మనాయక్ తండా, అర్పపల్లి గ్రామాల్లో సర్పంచులుగా పోటీ చేసే అభ్యర్థులు వినియోగించుకోవాలన్నారు.పెంబట్ల నామినేషన్ కేంద్రంలో కోనాపూర్,పెంబట్ల,పోచంపేట గ్రామాల్లో సర్పంచులు గా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్ వేయాలన్నారు. లచ్చక్కపేట నామినేషన్ కేంద్రంలో లచ్చక్కపేట,నాగునూరు,రంగపేట గ్రామాల సర్పంచ్ అభ్యర్థులు వినియోగించుకోవాలన్నారు.రేచపల్లి నామినేషన్ కేంద్రంలో రేచపల్లి,లచ్చనాయక్ తాండ,భీంరెడ్డి గూడెం, మ్యాడ రం తండా గ్రామాల సర్పంచు అభ్యర్థులు నామినేషన్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.అలాగే మండల కేంద్రంలోని ఎంపీడీవో కార్యాలయంలో మండల తహసీల్దార్ వహీదుద్దీన్,ఎస్సై పాకాల గీత లతో ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు.పోలింగు కేంద్రాల ఏర్పాటు,ఎన్నికల్లో పాటించే నియమనిబంధనల గురించి చర్చించారు.

## నామినేషన్‌లు దాఖలు చేసిన పలువురు అభ్యర్థులు

**సూర్య కోరుట్ల రూరల్**

గ్రామపంచాయతీ ఎన్నికల్లో పోటీ చేసే అభ్యర్థులు ఈరోజు వారి గ్రామాల్లోని ఎన్నికల కార్యాలయానికి వెళ్లి వారి నామినేషన్లను దాఖలు చేశారు. యూసఫ్ నగర్, సర్పంచ్ రెండు, వార్డు లకు ఐదు, ధర్మారం సర్పంచ్ 2, తిమ్మాయిపల్లి సర్పంచ్ 2, సంగం సర్పంచ్ 2, నోట్లో పెట్టు సర్పంచ్ 2, కల్లూరు సర్పంచ్ ఒకటి, సర్పరాజు పల్లి సర్పంచ్ రెండో వార్డు ఒకటి, జోగినపల్లి సర్పంచ్ రెండు వార్డు ఒకటి, పైడిమడుగు సర్పంచ్ అయిదు వార్డు ఒకటి, చిన్న మెట్పల్లి సర్పంచ్ ఒకటి ఈరోజు నామినేషన్ దాఖలు అయ్యాయని ఎన్నికల అధికారి తెలిపారు.

## నామినేషన్ కేంద్రాన్ని సందర్శించినరాష్ట్ర ఎన్నికల పరిశీలకులు

**సూర్య గంగాధర**



గంగాధర మండలం కురిక్యాల గ్రామపంచాయతీ ఎన్నికల నామినేషన్ క్లస్టర్ కేంద్రాన్ని రాష్ట్ర ప్రధాన ఎన్నికల పరిశీలకులు చంద్రశేఖర్ రెడ్డి శుక్రవారం పరిశీలించారు. నామినేషన్ విధివిధానాలు పరిశీలించారు. మండలం లో నామినేషన్ఈ కేంద్రాల వివరాలు అడిగి తెలుసు కున్నారు.కార్యక్రమంలో మండల అభివృద్ధి అధికారి రాము పంచాయతీ కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి.

## - ఎమ్మెల్యే డాక్టర్ ఎం సంజయ్ కుమార్



**సూర్య జగిత్యాల**

గల్ఫ్ కార్మికుల సంక్షేమానికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ తెలిపారు. రాయికల్ పట్టణానికి చెందిన గల్ఫ్ కార్మికుడు సుతారి ధర్మయ్య నవంబర్ నెలలో సౌదీ అరేబియాలో జరిగిన రోడ్డు ప్రమాదంలో మరణించగా సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ (%సాటా%) రియాద్ ఆధ్వర్యంలో ఒక లక్ష రూపాయల చెక్కును జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేతుల మీదుగా జగిత్యాలలో ధర్మయ్య భార్య విమల, కుటుంబ సభ్యులకుఅందజేశారు ఎమ్మెల్యే. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ తెలుగు గల్ఫ్ కార్మికులకు చేస్తున్న సేవలు అభినందనీయమని అన్నారు. రోడ్డు ప్రమాదంలో మరణించిన ధర్మయ్య పార్థివ దేహాన్ని స్వస్థలం తెప్పించడంలో కంపెనీలో రావాల్సిన ఫైనాన్సియల్ బెనిఫిట్స్ అందించడంలో,ఇండియన్ ఎంబసీ తో మాట్లాడడం సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ కృషి అభినందనీయమని అన్నారు. మానవ సేవే మాధవ సేవ గా భావించి సేవ చేయాలని అన్నారు.తెలంగాణ గల్ఫ్ కార్మికులు గల్ఫ్ దేశాల్లో చనిపోతే వారికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం 5 లక్షల ఎక్స్గ్రేషియా ఇస్తుందని,గల్ఫ్ కార్మికుల పిల్లలకు ప్రభుత్వ పాఠశాలల్లో,గురుకులాల్లో అడ్మిషన్లు ఇస్తుందని, సంక్షేమ పథకాల అమలు కోసం ఎన్నారై అడ్వైజరీ కమిటీని ఏర్పాటు చేసిందని గల్ఫ్ కార్మికులకు తెలంగాణ ప్రభుత్వం భరోసా కల్పించడం జరిగిందని అన్నారు. ఈ కార్యక్రమంలో సౌదీ అరేబియా తెలుగు అసోసియేషన్ రియాద్ అధ్యక్షులు మచ్చ శ్రీనివాస్,మాజీ మున్సిపల్ కౌన్సిలర్ క్యాదసు నవీన్,క్రాంతి, తదితరులు పాల్గొన్నారు.

## కేంద్రం ఇస్తున్న నిధులతోనే గ్రామాల అభివృద్ధి.

### - రాజన్న సిరిసిల్ల జిల్లా అధ్యక్షుడు గోపి



**సూర్య - కథలాపూర్**

కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని రాజన్న సిరిసిల్ల జిల్లా బిజెపి పార్టీ అధ్యక్షుడు రెడ్డ బోయిన గోపి అన్నారు. మండల కేంద్రంలో శుక్రవారం పార్టీ కార్యాలయంలో గ్రామ పంచాయతీ ఎన్నికల సందర్భంగా విలేకరులతో మాట్లాడారు. రెండు సంవత్సరాల తర్వాత పంచాయతీ ఎన్నికలకు మోక్షం లభించిందని, కేంద్ర నిధులతోనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయని అన్నారు.ఈ ఎన్నికల్లో బిజెపి పార్టీ బలపరచిన అభ్యర్థులను సర్పంచులుగా గెలిపించాలని, గ్రామాలను అభివృద్ధి చేసే భాధ్యత హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీసుకుంటారని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కిసాన్ మోర్చ జిల్లా అధ్యక్షుడు కోడిపల్లి గోపాల్ రెడ్డి, పార్టీ మండల అధ్యక్షుడు మల్యాల మారుతి, జిల్లా కార్యదర్శి శ్రీనివాస్,మాజీ అధ్యక్షుడు కంటే సత్యనారాయణ, నరేష్ రవి, కథలాపురం మహేష్, అల్గొట్ ప్రమోద్, ఆరే శివ, వీరేందర్,రాజేష్,సురేష్ తదితరులు ఉన్నారు.

## జ్యోతిరావు పూలే"కు ఘన నివాళి.

**సూర్య రామడుగు**



బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం పోరాడిన మహనీయుడు సామాజిక ఉద్యమకారుడు సంఘసంస్కర్త జ్యోతిరావు పూలే అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ కొనియాడారు. శుక్రవారం జ్యోతిరావు పూలేవర్థంతిని పురస్కరించుకొని ఘనంగా నివాళులర్పించి అనంతరం శ్రీనివాస్ కుమార్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతి కోసం నిరంతరం పాటుపడుతూ విద్య ద్వారా అభివృద్ధి సాధ్యమని విద్యను సమాజం కు అందించాలని ఉద్దేశంతో ముఖ్యంగా శ్రీ విద్య అభివృద్ధి కొరకు తన భార్య కు విద్య అందించి ద్వారా మహిళ శ్రీ బాలిక విద్యా కొరకు బీజాలు వేసిన వ్యక్తిగా మనం గుర్తించాల్సిన అవసరం ఎంతైనా ఉందని తెలిపారు. స్వాతంత్రం కంటే ముందే మహిళా విద్య అవశ్యకతను గుర్తించి తన భార్యకు విద్యను అందించి తద్వారా మహిళా వికాసానికి లింగ వివక్ష జాతి వివక్ష లేకుండా సమ సమాజ నిర్మాణం కోసం అహర్నిశలుఅణగారిన వర్గాల అభ్యున్నతికి విశేషంగా కృషి చేసిన మహనీయుడు మహాత్ముడు అని ప్రముఖ వ్యాపారి సామాజికవేత్త ఎం శ్రీనివాస్ కుమార్ తెలిపారు.

## రామడుగు మండలంలో సర్పంచుల నామినేషన్ల జోరు.

### - సర్పంచ్ స్థానాలకు 47- వార్డు సభ్యుల స్థానాలకు 130

**సూర్య రామడుగు**

రామడుగు మండలంలో 23 గ్రామాలలో సర్పంచుల ఎన్నిక కోసం గురువారం నామినేషన్ల పర్వం మొదలైంది. 23 గ్రామాలకు శుక్రవారం సర్పంచ్ స్థానాలకు47 వార్డు సభ్యుల స్థానాల కోసం 130 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు. గ్రామాల వారిగా కొరటపల్లి 3మోతే 1 గోపాలరావుపేట 3గుండి 2వన్నారం 3వెంకట్రావుపల్లి 2 తిరుమలాపూర్ 2చిప్పకుర్తి 4 షానగర్ 3 కిష్టాపూర్1 రంగసాయిపల్లి 1 దత్తోజిపల్లి1 వేదిర3వెలిచాల 1 దరఖాస్తులు వచ్చాయని తెలిపారు.రెండు రోజులలో మొత్తం సర్పంచ్ స్థానాలకు 47 వార్డు సభ్యులకు 130 దరఖాస్తులు వచ్చాయని ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు.

## బాల్య వివాహాల నిర్మూలన అందరి బాధ్యత....

**సూర్య - పెద్దపల్లి రూరల్**



బాల్య వివాహాలు చేయడం, ప్రోత్సహించడం చట్టరీత్యా నేరమని ,బాల్య వివాహాల నిర్మూలన మన అందరి బాధ్యత అని జిల్లా మహిళా సాధికారత కేంద్రం సమన్వయ కర్త దయా అరుణ అన్నారు. శుక్రవారం పెద్ద కాల్వలలోని మస్జిద్ ఆవరణలో మహిళా సాధికారత కేంద్రం ఆధ్వర్యంలో అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బాల్య వివాహల నిషేధ చట్టం- 2006 గురించి వివరిస్తూ ఆడపిల్ల వయస్సు 18 సం" లోపు ఆడపిల్లలకు,21సం" లోపు మగపిల్లలకు వివాహాలు చేయటం చట్ట రీత్యా నేరం, బాల్య వివాహానికి అనుమతినిచ్చిన,వివాహాన్ని నిర్వహించిన, జరగటానికి సహకరించిన బాల్య వివాహానికి హాజరైన వారందరూ నిందితులుగానే పరిగణించబడతారని వివరించారు. ఈ నేరానికి గాను సెక్షన్9,10,11,(1) మరియు13(10), ప్రకారం గరిష్టంగా 2 సంవత్సరాలు జైలు శిక్ష లేదా లక్ష రూపాయల వరకు జరిమానా లేదా రెండు విధించబడతాయి మరియు బెయిల్ లభించని నేరం అని, ఎక్కడైనా బాల్యవివాహాలు జరుగుతున్నట్లు తెలిస్తే చైల్డ్ హెల్ప్ లైన్ నంబర్-1098, 112, 100 లకు ఉచితంగా ఫోన్ చేసి తెలపాలని కోరారు. బాలల హక్కులు, ఉన్నత విద్య, ఫోక్సో చట్టం, సఖి సేవలు మహిళల హక్కులు తదితర అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో సుచరిత, సమత,యం.డి మోహిన్,యం.డి రహీం, అబ్దుల్ మాలిక్, అబ్దుల్ మతీన్, సయ్యద్ నజీర్ తదితరులు పాల్గొన్నారు.

## పంచాయితీ ఎన్నికల్లో 42 నామినేషన్లు దాఖలు

**సూర్య వేములవాడ:**

వేములవాడ నియోజకవర్గ పరిధిలో పంచాయితీ ఎన్నికలకు సంబంధించి సర్పంచ్, వార్డు సభ్యుల నుండి మొత్తం 42 నామినేషన్లు దాఖలయ్యాయి. సర్పంచ్, వార్డు సభ్యులు కలిపి మొత్తం 77 నామినేషన్లు కాగా, సర్పంచ్ 42 వార్డు సభ్యులు 35 స్థానాలు ఉన్నాయి. ఇందులో కోనరావుపేట సర్పంచ్ స్థానాలు 28 కాగా, 16 దాఖలయ్యాయి.రుద్రంగి సర్పంచ్ స్థానాలు 10 ఉండగా, 4 సర్పంచ్, వార్డులు 86 ఉండగా, 5 దాఖలు అయ్యాయి.చందర్తిసర్పంచ్ స్థానాలు 19 కాగా, 13 దాఖలు అయ్యాయని, 174 ఉండగా, 11 దాఖలు అయ్యాయి. వేములవాడ అర్బన్ సర్పంచ్ స్థానాలు 11 ఉండగా, 02 దాఖలు అయ్యాయి. 104 వార్డులు ఉండగా, ఇంకా దాఖలు కాలేదు. వేములవాడ రూరల్ సర్పంచ్ స్థానాలు 17 ఉండగా, 07 దాఖలు అయ్యాయి. వార్డులు 146 కాగా, 07 దాఖలు అయ్యాయి.

## సర్పంచ్ అభ్యర్థిగా మాజీ మావోయిస్టు జ్యోతక్క నామినేషన్

**సూర్య కోనరావుపేట**



కోనరావుపేట మండలం శివంగలపల్లి గ్రామ సర్పంచ్ అభ్యర్థిగా మాజీ మావోయిస్టు జ్యోతక్క అలియాస్ నేరెళ్ల జ్యోతి నామినేషన్ వేశారు. సుమారు రెండు దశాబ్దాల పాటు మావోయిస్టు పార్టీలో కొనసాగి 2023 అసెంబ్లీ ఎన్నికల సమయంలో కేంద్ర కమిటీ సభ్యురాలుగా ఉన్న ఆమె పోలీసులకు లొంగిపోయింది. బీఆర్ఎస్ పార్టీలో చేరి రాజకీయాల్లో చురుగ్గా పాల్గొంటుంది. ప్రజాసేవ చేయడమే తన లక్ష్యమని, తన స్వగ్రామమైన శివంగలపల్లి గ్రామ అభివృద్ధికై రిజర్వేషన్ సహకరించడంతో సర్పంచ్ అభ్యర్థిగా నామినేషన్ వేశాను.


## కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని

### తిరుమల తిరుపతి దేవస్థానం ఈవోకు వినతి

#### - టీటీడీ ఈఓ సానుకూలంగా స్పందించినట్లు

#### - రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడి

**సూర్య కోరుట్ల టౌన్**



కోరుట్ల టిటిడి కళ్యాణమండపానికి నిధులివ్వాలని తిరుమల తిరుపతి దేవస్థానం ఈవో అనిల్ కుమార్ సింఘాల్ కలిసి వినతి చేయగానే సానుకూలంగా స్పందించినట్లు రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు జువ్వాడి కృష్ణారావు వెల్లడించారు. శుక్రవారం ఈ మేరకు విలేఖరులతో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు జువ్వాడి కృష్ణారావు మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో దేవాదాయ శాఖ మంత్రిగా దివంగత జువ్వాడి రత్నాకర్ రావు కొనసాగిన కాలంలో కోరుట్ల పట్టణంలో తిరుమల తిరుపతి దేవస్థానం ద్వారా కళ్యాణ మండప నిర్మాణం చేపట్టారన్నారు.తదనంతరం అధికారంలోకి వచ్చిన టీఆర్ఎస్ ప్రభుత్వం నిర్లక్ష్యం ఫలితంగా మిగిలిన పనులు పూర్తి చేయడానికి కావాల్సిన నిధులను మంజూరు చేయాల్సిందిగా రాష్ట్ర ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ సంక్షేమ మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్,ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ ద్వారా సిఫారసు చేసిన పత్రాలు టీటీడీ ఈవో అనిల్ కుమార్ సింఘాల్ ను కలిసి అంద జేసినట్లు తెలిపారు.దీంతో టీటీడీ ఈవో నేరుగా కలిసి వినతి పత్రాలు అందజేయగానే సానుకూలంగా స్పందించారని జువ్వాడి కృష్ణారావు పేర్కొన్నారు.

## బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మహాత్మ జ్యోతిపూలే

### - మండలంలో ఘనంగా వర్ధంతి వేడుకలు

**సూర్య - మానకొండూర్ :**



మహాత్మ జ్యోతిపూలే 135వ వర్ధంతి వేడుకలు శుక్రవారం మండలంలోని పచ్చునూర్ గ్రామంలో ఆరేపల్లి క్రాంతి కుమార్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. మహాత్మ జ్యోతిపూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం క్రాంతి కుమార్ మాట్లాడుతూ ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి, మహిళా సాధికారతకు చేసిన సేవలను మరువలేనివి అన్నారు.జ్యోతిపూలే చేసిన సామాజిక సేవలు, అసమానతలకు వ్యతిరేకంగా ఆయన చేసిన పోరాటాలు, విద్య యొక్క ప్రాముఖ్యతను గుర్తుచేశారు.ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ దాసరి వేణు, దాసారం స్వామి,పిన్నింటి రాజిరెడ్డి, నరసింహారెడ్డి, కసిరెడ్డి జగన్ రెడ్డి,బోయిని కొమురయ్య,పిట్టల మల్లేష్ తదితరులు ఉన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ వాసుల నీటి సమస్యను పరిష్కరించాలి

### - దుమాల శ్రీకాంత్

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల పెద్దూరు డబుల్ బెడ్రూమ్ కాలనీవాసు లు ఎదుర్కొంటున్న నీటి సమస్యను బిజెపి పట్టణ అధ్యక్షులు దుమాల శ్రీకాంత్ ఆధ్వర్యంలో పర్యవేక్షించారు.అనంతరం వారు మాట్లాడుతూ నీటి సమస్యపై తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తు పేద ప్రజలకు ఇళ్లను నిర్మించి ఇచ్చారే తప్ప నిత్యవసరమైనటువంటి నీటి సమస్యను గాలికి వదిలేసారని ఆవేదన వ్యక్తం చేశారు. నాలుగైదు రోజులకు ఒకసారి మాత్రమే మిషన్ భగీరథ నీరు వదలడం వలన ఇంటి మహిళలు తీవ్రమైన ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. ఉదయం నుండి రాత్రి వరకు ప్రతి పనికి నీరు ఎంతో అవసరమని,నీటి సమస్య వల్ల పాఠశాలకు వెళ్లే పిల్లలకు,కూలి పనులకు వెళ్లే కార్మికులు సరైన సమయానికి వెళ్లలేక ఇబ్బందులకు గురవుతున్నారని ఇట్టి సమస్యను మున్సిపల్ అధికారులకు,కలెక్టర్ కు పలుమార్లు వినతి పత్రం ఇచ్చిన అధికారుల నిర్లక్ష్యం కొనసాగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు.ఎంపీ బండి సంజయ్ ఇచ్చిన బోరు నీరు గ్రౌండ్ ఫ్లోర్ వరకు మాత్రమే అందిస్తుందని,జిప్లస్ టు ఇండ్లకు మిషన్ భగీరథ నీరే ఏకైక మార్గమని వారు అన్నారు.డబుల్ బెడ్ రూమ్ నివాసులకు మిషన్ భగీరథ నీళ్లు ప్రతిరోజు అందిస్తూ నీటి సమస్య లేకుండా వెంటనే పరిష్కారం చూపాలని లేనియెడల కాలనీవాసుల తో మున్సిపాలిటీని ముట్టడిస్తామని వారు హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో సూరం వినయ్, రచ్చ రాహుల్,దేవరాజు,కొంపెల్లి విజయ్,అభి, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# అణగారిన వర్గాల "అక్షరాస్యత" "సమానత్వం" కోసం జీవితాంతం పోరాడిన మహావీరుడు జ్యోతిబాపూలే

- ఘనంగా మహాత్మా జ్యోతిబాపులే వర్ధంతి.

- ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ, ఎం జె ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టు పెల్లి లక్ష్మణ్

**సూర్య కోరుట్ల టౌన్**

జ్యోతిబాపూలే సమాజంలో అణగారిన వర్గాల కోసం "అక్షరాస్యత" "సమానత్వం" "మహిళ సాధికారత" కోసం జీవితాంతం పోరాడిన మహా వీరుని పోరాటపటిమా స్ఫూర్తిదాయకమని ఎమ్మార్పీఎస్,ఎంఎస్పీ,ఎం.జె.ఎఫ్, రాష్ట్ర ఉపాధ్యక్షులు చెట్టుపల్లి లక్ష్మణ్ అన్నారు. శుక్రవారం కోరుట్ల పట్టణంలోని బాబు జగ్జీవన్ రామ్ విగ్రహం వద్ద మహాత్మ జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ మాట్లాడుతూ దేశ సామాజిక చరిత్రలో చిరస్థాయిగా నిలిచే మహనీయుల్లో ఒకరు "మహాత్మా జ్యోతిబాపూలే" సమాజంలో అణగారిన వర్గాల "అక్షరాస్యత", "సమానత్వం." "మహిళా సాధికారత" కోసం జీవితాంతం



పోరాడిన మహావీరుని,పోరాట పటిమ స్ఫూర్తిదాయకం,అని తెలియజేశారు."పూలే" జీవిత లక్ష్యం సమాజంలో ఉన్న "అసమానతలు "అన్యాయాలు, "కులవివక్షను" నిర్మూలించే "దిశ" గా ప్రజల్లో చైతన్యం తీసుకు రావడం "విద్య" లేకుండా విముక్తి లేదు" అనే ఆయన సందేశం నేటికీ సమాజానికి మార్గదర్శకం అని లక్ష్మణ్ అన్నారు."బాలికల" విద్య కోసం స్థాపించిన తొలి "మహిళా పాఠశాల" భారతీయ విద్యా చరిత్రలో విప్లవాత్మకమని అన్నారు. బలహీన వర్గాల కోసం పోరాడిన ఒక మహనీయుడు ప్రతి ఒక్కరం "పూలే" ఆలోచనలను ఆచరణగా తీసుకొని అన్ని రంగాలలో అభివృద్ధి దిశగా వెళ్లాలని చెట్టుపెల్లి లక్ష్మణ్ సూచించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మరియు వికలాంగులు,అనుబంధ సంఘ నాయకులు వొడ్నాల శ్రీనివాసరావు,చెట్టుపెల్లి ఓం ప్రకాష్,చిట్యాల లచ్చయ్య,మంగ సాయి నిఖిల్,గట్ల సాయిప్రసాద్,వంక గంగాధర్,బండారి శీను,చెట్టుపెల్లి యశ్వంత్,ప్రత మహేష్,చిట్యాల వర్షిత్,బెక్కం వర్షిత్,తెడ్డు సన్నీ తదితరులు పాల్గొన్నారు.

## నిధుల మంజూరు పట్ల ప్రణవ్ కు సన్మానం

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రి ఎదురుగా ఉన్న చౌరస్తాను పూలే చౌరస్తాగా అభివృద్ధి చేయడానికి నిధులు మంజూరు చేయించిన కాంగ్రెస్ ఇంచార్జి వొడితల ప్రణవ్ బాబును శుక్రవారం ప్రజా సంఘాల నాయకులు సన్మానించారు. పట్టణంలో పలు చౌరస్తాల అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయడం పట్ల వారు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలోప్రజా సంఘాల నాయకులు వేల్పుల రత్నం, ఎండి. ఖాలీద్ హుస్సేన్, మార్త రవీందర్, వేల్పుల ప్రభాకర్, రామ్ రాజేశ్వర్, చంద్రశేఖర్, పసుల స్వామి, బుర్ర కుమార్, ఎర్ర రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## "ఆల్ఫోర్స్ టైని టాట్స్ లో వండర్ వరల్డ్ ఫెస్ట్"

**సూర్య కరీంనగర్**



వావిలాల పల్లి లోని ఆల్ఫోర్స్ టైనీ టాట్స్ ప్రీ ప్రైమరీ బ్లాకులో వండర్ వరల్డ్ ఫెస్ట్ నిర్వహిం చబడినది. దీనికి ముఖ్యఅతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ వి నరేందర్ రెడ్డి విచ్చేసి విద్యార్థులకు తమ అమూల్యమైన సందేశాన్ని ఇచ్చారు. ఈ ఫెస్టిను మూడు విభాగాలుగా వర్ణించడం జరిగింది మొదటిది విఎన్ఆర్ ఎయిర్ లైన్స్ రెండవది ఆల్ ఫోర్స్ ఫైర్ లెస్ రెస్టారెంట్ మూడోది కమ్యూనిటీ హెల్పర్స్ ఈ విషయాలపై డాక్టర్ వి నరేందర్ రెడ్డి చక్కటి వివరణ ఇచ్చారు. విద్యార్థులకు ఏర్పోర్ట్ అంటే, ఎయిర్ లైన్స్ అంటే ఏమిటో చక్ విద్యార్థులకు జంక్ ఫుడ్ తినడం వలన వచ్చే వ్యాధుల గురించి తెలియజేశారు జంక్ ఫుడ్ తినడం మానేయాలని అన్నారు. కమ్యూనిటీ హెల్పర్స్ గురించి అనగా డాక్టర్లు,రైతులు,టీచర్లు, సైనికులు, ఇతరుల యొక్క ప్రాముఖ్యతను తెలిపారు.వారు తమ అమూల్యమైన సేవలతో సమాజానికి ఎంతో తోడ్పడుతున్నారు. విద్యార్థులు చాలా చక్కగా తమ విభాగాలలో నైపుణ ప్రదర్శించారు వారిలో ఉన్న సృజనాత్మకతను కొనియాడారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ప్రిన్సిపల్, టీచర్లు పాల్గొన్నారు.

## జ్యోతిరావు పూలే ఆశయాలను కొనసాగించాలి

**సూర్య, హుజురాబాద్**



సమాజ ఫలాలు కొందరికే కాకుండా అందరికి రావాలని బడుగు, బలహీన వర్గాల అభివృద్ధి కోసం కృషి చేసిన మహాత్మ జ్యోతిబాపూలే ఆశయాలను కొనసాగించాలని హుజురాబాద్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ వొడితల ప్రణవ్ బాబు అన్నారు. శుక్రవారం పూలే 136వ వర్ధంతి వేడుకలు హుజురాబాద్ పట్టణంలోని జమ్మికుంట రోడ్ లో చౌరస్తాలో ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ప్రణవ్ తో పాటు పలువురు నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ చదువుతోనే అభివృద్ధి సాధ్యమని, అది అందరి హక్కు అని, అక్షరాస్యత అందరికి అందాలని కొట్లాడారని, ఆయన స్ఫూర్తితో హుజురాబాద్ నియోజకవర్గంలోని ప్రతి ఒక్కరికి ప్రభుత్వం అందించే నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందజేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో పూలే ఉత్సవ కమిటి అధ్యక్షులు ఇప్పలపెల్లి చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి తులసి లక్ష్మణమూర్తి, గౌరవ అధ్యక్షులు చందుపట్ల జనార్ధన్, ఉప్పు శ్రీనివాస్, సందెల వెంకన్న, బుర్ర కుమార్, ఉపాధ్యక్షులు మార్త రవీందర్, వడ్లూరి విజయ్ కుమార్, మధు, శ్రీనివాస్, సాగర్, కొలిపాక శంకర్, నరేష్, పూర్ణ చందర్, మేకల తిరుపతి, పుష్పలత, కొలిపాక శ్రీనివాస్, టి. శ్రీనివాస్ గౌడ్, శ్రీనివాస్, వేల్పుల రత్నం, రామ్ రాజేశ్వర్, శ్రీనివాస్, రాజ్ కుమార్, సొల్లు బాబు, ఎర్ర రవీందర్, బిఆర్ గౌడ్, కేఆర్ బిక్షపతి, మిడిదొడ్డి రాజు తదితరులు పాల్గొన్నారు.



## కేంద్ర నిధులకోసమే పంచాయతీ ఎన్నికలు

- బీజేపీ నాయకుడు బాస సత్యనారాయణ

**సూర్య తిమ్మాపూర్**

పంచాయతీ ఎన్నికలు నిర్వహించడానికి ప్రధాన కారణం కేంద్ర నిధులేనని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బాస సత్యనారాయణ తెలిపారు. మహాత్మానగర్‌లో బీజేపీ మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి ఆధ్వర్యంలో జరిగిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు.గ్రామాల అభివృద్ధి కోసం అవసరమైన నిధులు కేంద్రంలోని మోదీ ప్రభుత్వమే ఇస్తోందని, ఉజ్వల గ్యాస్, రేషన్ బియ్యం, రోడ్లు, వీధి లైట్లు, నరేగా పనులుప్రతి అంశానికి కేంద్ర నిధులు కీలకమని చెప్పారు. బండి సంజయ్ ఎంపీ ల్యాడ్స్ నిధులతో అనేక అభివృద్ధి పనులు జరిగాయని, సీఎస్సార్ నిధులు తీసుకువచ్చి పాఠశాలలు, ఆసుపత్రుల్లో మౌలిక సదుపాయాలు కల్పించామని తెలిపారు.రెండేళ్లుగా కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధికి ఏ రూపాయి ఖర్చు చేయలేదని విమర్శించిన సత్యనారాయణ, ఊరు బాగు కావాలంటే బీజేపీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జిల్లా, మండల నాయకులు అధికార ప్రతినిధి బొంతల కళ్యాణ్ చంద్ర,మండల ఇంచార్జి నరహరి లక్ష్మారెడ్డి,బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి చాడ అనితా రెడ్డి, జిల్లా ఈసి మెంబర్ బూట్ల శ్రీనివాస్, బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, బుర్ర శ్రీనివాస్, రామిడి మహేందర్ రెడ్డి, బండి స్వామి,ఉప్పునూటి సాగర్, జంగ సునీల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్ లు, బెల్ట్ షాప్ యజమానుల బైండోవర్

- సర్పంచుల ఎన్నికలు ప్రశాంత వాతావరణంలో జరగాలి

- ఎస్ఐ తిరుపతి

**సూర్య, వీణవంక**



ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా ముందస్తుగా మండలంలోని సుమారు 30 మంది రౌడీ షీటర్ లు, బెల్ట్ షాప్ యజమానులను తహశీల్దార్ ఎదుట శుక్రవారం బైండోవర్ చేసినట్లు ఎస్ఐ ఆవుల తిరుపతి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రవర్తన నియమావళిని ప్రతి ఒక్కరు తప్పక పాటించాలని, పోలింగ్ రోజున నిర్భయంగా ఓటర్లు తమ ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఓటర్లను ఎవరైనా బెదిరించిన, ప్రలోభాలకు గురి చేసిన కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్ఐ హెచ్చరించారు. ఎన్నికల సమయంలో ఎవరైనా మద్యం అమ్మితే కేసు నమోదు చేస్తామని వివరించారు.

## కరీంనగర్‌లో దీక్ష దివస్ గోడప్రతి ఆవిష్కరించిన ఎమ్మెల్యే గంగుల

**సూర్య కరీంనగర్**




కేసీఆర్ సచ్చుడో%ా% తెలంగాణ వచ్చుడో అనే నినాదంతో ఆమరణ నిరాహార దీక్ష ప్రారంభించిన రోజును దీక్ష దివస్గా నిర్వహిస్తున్నామని బీఆర్ఎస్వి జిల్లా కోఆర్డినేటర్ పొన్నం అనిల్ కుమార్ గౌడ్ తెలిపారు.కరీంనగర్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో, దీక్ష దివస్ గోడప్రతిని మాజీ మంత్రి, ఎమ్మెల్యే గంగుల కమలాకర్, జిల్లా పార్టీ అధ్యక్షులు జివి రామకృష్ణారావుతో కలిసి ఆవిష్కరించారు.డిసెంబర్ 29న శాతవాహన విశ్వవిద్యాలయం ఎదుట జరగనున్న దీక్ష దివస్ కార్యక్రమానికి ఉమ్మడి జిల్లావ్యాప్తంగా విద్యార్థులు, యువత భారీ సంఖ్యలో హాజరుకావాలని అనిల్ గౌడ్ పిలుపునిచ్చారు. 'కేసీఆర్ త్యాగం వల్లే నేడు యువత పొందుతున్న ప్రయోజనాలను తెలియజేయడమే లక్ష్యం' అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే గంగుల కమలాకర్, మాజీ ఎంఎల్సీ నారదాసు లక్ష్మణరావు, జిల్లా అధ్యక్షులు జివి రామకృష్ణారావు, నగర అధ్యక్షుడు చల్లా హరిశంకర్, బీఆర్ఎస్వి ఇంచార్జ్ చుక్కా శ్రీనివాస్, చెన్నమళ్ళ చైతన్య, బొంకూరి మోహన్, బండ వేణు యాదవ్, నేతి రవివర్మ, పటేల్ సుధీర్ రెడ్డి, పబ్బతి శ్రీనివాస్ రెడ్డి, మిడిదొడ్డి నవీన్, అన్వేష్, శ్యామ్ సుందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## సీఎం పై కౌశిక్ రెడ్డి వ్యాఖ్యలపై కాంగ్రెస్ నేతల ఆగ్రహం

- పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు

**సూర్య జమ్మికుంట**



కరీంనగర్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై అనుచిత వ్యాఖ్యలు చేసిన హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి పై కాంగ్రెస్ నాయకులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. గాంధీ చౌరస్తాలో ఎమ్మెల్యే దిష్టిబొమ్మను వ్యక్తం చేశారు టీపీసీసీ ప్రచార కమిటీ సభ్యుడు సాయిని రవి మాట్లాడుతూ ఒక ప్రజా ప్రతినిధిగా ఉండి విచక్షణ కోల్పోయి మాట్లాడటం ప్రజాస్వామ్య విలువలకు విరుద్ధం అన్నారు.. ముఖ్యమంత్రిపై నోటికి వచ్చినట్లు అసభ్య పదజాలంతో విమర్శలు చేయడం ప్రజాస్వామ్యానికే మాయని మచ్చ అన్నారు కౌశిక్ రెడ్డి పై తక్షణమే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ జమ్మికుంట పట్టణ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు అందజేశారు.ఈ కార్యక్రమంలో జమ్మికుంట వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పుల్లూరి స్వప్న సదానందం వైస్ చైర్మన్ ఎర్రం సతీష్ రెడ్డి గూడెపు సారంగపాణి పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పూదరి రేణుక శివకుమార్ గౌడ్ మార్కెట్ డైరెక్టర్లు గడ్డం దీక్షిత్ మనుపటి సూర్య రాజేశ్వర్ రావు యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి కుమ్మరి శ్యామ్ గంగరపు మహేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి పంజల అజయ్ గౌడ్ సీనియర్ నాయకులు ఆడెపు కిరణ్ కుతడి తిరుపతి సుమన్ విన్ను తదితరులు పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికలకు మోడల్ కోడ్ ఆఫ్ కండక్ట్ నిబంధనల వివరణ.

- గ్రామాల్లో ఎన్నికల అవగాహన కార్యక్రమం.

- తిమ్మాపూర్ సిఐ సదన్ కుమార్ పరిశీలన.

**సూర్య చిగురుమామిడి**



చిగురుమామిడి మండలంలోని పీచుపల్లి, చిన్న ములుకనూరు గ్రామాల పోలింగ్ కేంద్రాలను తిమ్మాపూర్ సీఐ సదన్ కుమార్ శుక్రవారం సందర్శించారు. రాబోయే ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల ఏర్పాట్లు, భద్రతా పరిస్థితులను ఆయన సమీక్షించారు. అనంతరం గ్రామ ప్రజలకు ఎంసీసీ (మోడల్ కోడ్ ఆఫ్ కన్డక్ట్) నిబంధనలను వివరించారు. ఎన్నికల సమయంలో ఎలాంటి చట్టవిరుద్ధ చర్యలు, ప్రలోభాలు, బెదిరింపులు జరిగినా కఠిన చర్యలు తీసుకోవడం తప్పదని సీఐ స్పష్టం చేశారు. ఓటర్లు స్వేచ్ఛగా, భయభ్రాంతులు లేకుండా తమ ఓటు హక్కును వినియోగించుకునేందుకు అన్ని భద్రతా చర్యలను పోలీసులు చేపట్టినట్టు తెలిపారు. స్వచ్ఛమైన, శాంతియుత ఎన్నికల కోసం ప్రతి ఒక్కరూ సహకరించాలని గ్రామస్తులను సీఐ కోరారు. ఎన్నికల నిబంధనల ఉల్లంఘనకు ఎవ్వరినీ ఉపేక్షించబోమని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చిగురుమామిడి సబ్ ఇన్ స్పెక్టర్ సాయి కృష్ణ తో పాటు పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు.

# టెట్ మినహాయింపు కోరుతూ ప్రధానమంత్రికి ఇమెయిల్

**- టిఎస్ యుటిఎఫ్ రాజన్న సిరిసిల్ల**

**సూర్య, సిరిసిల్ల టౌన్**



సర్వీసులో ఉన్న ఉపాధ్యాయులకు ఉపాధ్యాయ అర్హత పరీక్ష మినహాయింపు ఇవ్వాలని కోరుతూ స్కూల్ టీచర్స్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పిలుపు మేరకు తెలంగాణ రాష్ట్ర ఐక్య ఉపాధ్యాయ ఫెడరేషన్ రాజన్న సిరిసిల్ల జిల్లా కమిటీ ఆధ్వర్యములో ప్రధాన మంత్రికి వినతిపత్రాలు ఇ మెయిల్ ద్వారా పంపించారు. ఈ సందర్భంగా రాష్ట్ర కార్యదర్శి గోల్కొండ శ్రీధర్ మాట్లాడుతూ సీనియర్ ఉపాధ్యాయులు టెట్ పాస్ కావలసిందం అన్యాయమని,సుప్రీంకోర్టు తీర్పు వచ్చి రెండు నెలలు గడుస్తున్నా తీర్పుపై సమీక్ష చేయకపోవడం వలన సీనియర్ ఉపాధ్యాయుల ఉద్యోగాలకు కేంద్ర ప్రభుత్వం రక్షణ కల్పిస్తామనే భరోసా ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.ఎన్సీటీఈ నోటిఫికేషన్ ప్రకారమే 2010 ఆగస్టు 23కు ముందు నియామకం అయిన ఉపాధ్యాయులకు టెట్ అవసరం లేదని పేర్కొన్నందున గత 15 సంవత్సరాలుగా టెట్ వ్రాయాలనే ఆలోచన చేయలేదని,డిఎస్సీ పరీక్ష వ్రాసి ఉపాధ్యాయులుగా ఎంపికైన వారిని ఇప్పుడు అర్హత పరీక్ష వ్రాయాలనడం హాస్యాస్పదమని అన్నారు.కేంద్ర ప్రభుత్వం తక్షణమే స్పందించి సీనియర్ ఉపాధ్యాయులకు టెట్ నుండి మినహాయింపునిస్తూ పార్లమెంటు శీతాకాల సమావేశాల్లో చట్టం చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో టీఎస్ యుటిఎఫ్ జిల్లా పూర్వ అధ్యక్షులు పాకాల శంకర్ గౌడ్, జిల్లా అధ్యక్షులు పర్కాల రవీందర్, జిల్లా ప్రధాన కార్యదర్శి జంగిటి రాజు, జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి రమేష్, జిల్లా కార్యదర్శులు ఎలగొండ రవి, పాముల స్వామిలు పాల్గొన్నారు.



# పూలే ఆశయ సాధన కోసం కృషిచేద్దాం.

**- ముఖ్య అతిథి మాజీ జడ్పీ ఫ్లోర్ లీడర్, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు గీకురు రవీందర్.**

**సూర్య, చిగురుమామిడి**

చిగురుమామిడి మండలం ఉల్లంపల్లి గ్రామంలో బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ ఆధ్వర్యంలో మహాత్మా జ్యోతిబా పూలే 135వ వర్ధంతి కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహిం చారు. పూలే దంపతుల విగ్రహాలకు పూల మాలలు సమర్పించి ఘన నివాళి అర్పించారు. ఈ కార్యక్రమానికి మాజీ జెడ్పి ఫ్లోర్ లీడర్, రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం ఉపాధ్యక్షులు గీకురు రవీందర్ ముఖ్య అతిథిగా హాజరైనారు. ఈ సందర్భంగా గీకురు రవీందర్ మాట్లాడుతూ దేశములో మొట్టమొదటి సామాజిక తత్వవేత్త, సంఘ సంస్కర్త మహాత్మా జ్యోతిభా పూలే ఆశయ సాధన కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. భారతదేశంలోని శూద్రాతి శూద్రులు, దళిత బహుజన, ఆదివాసీ గిరిజన, ముస్లిం మైనార్టీలు బ్రాహ్మణీయ కుల వ్యవస్థలో కుల వివక్షకుగురవుతు బానిసలుగా ఉన్నారని గ్రహించాడు. కుల వివక్షతపై పోరాడాలని, బడుగు బలహీన వర్గాల్లో జ్ఞాన సంపద నింపి సామాజిక చైతన్యులను చేయాలని నిశ్చయించుకున్నాడు. సమాజములో సగ భాగంగా ఉన్న స్త్రీలు అభివృద్ధి చెందకపోతే సమాజం అభివృద్ధి చెందదని పూలే భావించాడన్నారు. స్త్రీలు విద్యావంతులు కావాదానికి ముందుగా తన భార్య సావిత్రిని పాఠశాలకు పంపి ఆమె ద్వారా మహిళలకు విద్యాభ్యాసం ప్రారంభించారు. తన ఆశయ సాధనలో ఎన్ని అవమానాలు, అవరోధాలు ఎదురైనా గానీ వెనుకడుగు వేయలేదన్నారు. బ్రాహ్మనీయ కుల వ్యవస్థలో దోపిడికి, అణిచి వేతకు, కుల వివక్షతకు గురవుతున్న బడుగుల బ్రతుకుల్లో వెలుగు నింపుటకు తన జీవితాన్ని, కుటుంబాన్ని త్యాగం చేసిన త్యాగశీలియని కొనియాడారు. ప్రస్తుతం దేశములో ఉన్న సామాజిక, ఆర్థిక అసమానతలను తొలిగించి సమాజంలో అందరు స్వేచ్ఛ, సమానత్వం పొందుటకు మహాత్ముని ఆదర్శాలను అనుసరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం గ్రామ శాఖ అధ్యక్షుడు సుదగోని రాజు గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బుర్ర శ్రీనివాస్, కానవేని శివకుమార్, బుర్ర సంపత్, సుదగోని రామచంద్రం, బెజ్జంకి అంజయ్య, చీముర్తి నర్సయ్య, పత్తెము సమ్మయ్య, నాంపెల్లి తిరుపతి, సుదగోని వీరాస్వామి, బుర్ర శ్రీలత తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయండి.

**- ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్.**

**సూర్య, జగిత్యాల**

జగిత్యాల పట్టణం లో చేపట్టిన పలు అభివృద్ధి పనులపై ఎమ్మెల్యే సంజయ్ కుమార్ మునిసిపల్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. జగిత్యాల పట్టణంలో పెండింగ్ పనులు త్వరిత గతిన పూర్తి చేయాలని, వివిధ కారణాలతో నిలిచిపోయిన పనుల విషయంలో టెండర్ రద్దు చేసి,ఇతర ప్రాంతాల్లో అట్టి నిధులు కేటాయించాలని అన్నారు. ప్రాధాన్యత ను బట్టి నూతన అభివృద్ధి పనుల అంచనాలు సిద్ధం చేయాలని అన్నారు.ఈ కార్యక్రమంలో కమిషనర్ స్పందన పబ్లిక్ హెల్త్ ఈఈ సంపత్, డి ఈ ఆనంద్, వరుణ్, ఎ ఈ లు అనిల్,లక్ష్మీ, మున్సిపల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.




# ముగిసిన సంకల్ప శిక్షణ శిబిరం

**సూర్య, జగిత్యాల అర్బన్**

గత నాలుగు రోజులుగా ఆరోగ్య కార్యకర్తలకు ఆశా కార్యకర్తలకు స్థానిక గవర్నమెంట్ మెడికల్ కళాశాలలో మాతా శిశు సంరక్షణ, నవజాత శిశువుల సంరక్షణపై సంకల్ప శిక్షణ కార్యక్రమం లో భాగంగా జరుగుతున్న శిక్షణా తరగతులు శుక్రవారం ముగిశాయి.ఈ కార్యక్రమంలో జిల్లా వైద్య అధికారి డాక్టర్ ప్రమోద్ కుమార్, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి, గైనకాలజిస్ట్ హెచ్ ఓ డి డాక్టర్ అరుణ కుమారి, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్ ముఖ్య అతిథులుగా పాల్గొని శిక్షణ తరగతులు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మన రాష్ట్రంలో శిశు మరణాల రేటు ను సింగిల్ డిజిట్ లోపు తీసుకురావడానికి తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. మాతృ సంరక్షణ చర్యల్లో భాగంగా స్త్రీలకు కౌమార దశ నుండి వారి ఆరోగ్యం పట్ల తగిన జాగ్రత్తలు తీసుకోవాలని తద్వారా వారి వైవాహిక జీవితం అలాగే గర్భధారణ సమయంలో, ప్రసూతి సమయంలో ఆరోగ్యంగా ఉంటారని తెలిపారు. ప్రజలలో ఆరోగ్య కార్యకర్తలు ఆశా కార్యకర్తలు విస్తృతమైన అవగాహన ద్వారా వారి యొక్క ఆరోగ్యం పట్ల తీసుకునే ఆహారపు అలవాట్ల పట్ల మెలకువలు నేర్పించాలని సూచించారు. గర్భధారణ జరిగిన 12 వారాలలోపు తప్పకుండా రిజిస్ట్రేషన్ చేసి దనుర్వాతాన్ని రాకుండా నెల విరామంతో టెటనస్ డిప్తీరియా వన్ అండ్ టూ దోసులు ఇప్పించాలని తెలిపారు. రక్తహీనతను నివారించడానికి ఐరన్ అండ్ పోలిక్ యాసిడ్ మాత్రలను ఇప్పించాలని, ఆకుకూరలు, కూరగాయలు ఎక్కువగా తీసుకోవాలని,క్రమం తప్పకుండా వైద్యాధికారులచే నిశితంగా పరీక్షింప చేయాలని సూచించారు. బర్త్ ప్లా న్ ముందుగా ప్రిపేర్ చేసుకున్నట్లుగా అన్ని సదుపాయాలు ఉన్న మాతా శిశు సంరక్షణ లాంటి కేంద్రాల్లోనే డెలివరీ అయ్యేవిధంగా తోడ్పాటు అందించాలని తెలిపారు. అనంతరం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వారికి శిక్షణ అందించారు. డెలివరీ అయిన తర్వాత నవజాత శిశువుల సంరక్షణ గురించి , తల్లి బిడ్డకు పాలు పట్టే విధానాల గురించి, కంగారు పిల్లలను సంరక్షించే విధానం గురించి (తల్లి శరీరానికి బిడ్డ శరీరం అతుక్కొని ఉండే విధంగా) విపులంగా వివరించారు. ఈ కార్యక్రమంలో ఉప వైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్, ప్రోగ్రాం ఆఫీసర్లు డాక్టర్ ఏ శ్రీనివాస్ ,మాతా శిశు సంరక్షణ అధికారి డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ డాక్టర్ జైపాల్ రెడ్డి , డాక్టర్ అరుణకుమారి, డాక్టర్ స్వరూప గైనకాలజిస్ట్, పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ సాయి కిరణ్, ఎన్ హెచ్ ఎం డిపిఓ రవీందర్ వైద్య సిబ్బంది పాల్గొన్నారు

# మృతుడి కుటుంబానికి రూ. 40 వేల ఆర్థిక సహాయం

**సూర్య, శంకరపట్నం**

శంకరపట్నం మండలం మెట్ పల్లి గ్రామానికి చెందిన తోట మహేందర్ ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో, ఆయన కుటుంబానికి నాగార్జున డైరీ యాజమాన్యం ఆర్థిక సహాయాన్ని అందించింది. శుక్రవారం జరిగిన కార్యక్రమంలో జన శ్రీ యోజన కింద రూ. 40,000ను డైరీ ఏజీఎం ఆకునూరి సుధాకర్ అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాడి రైతుల సంక్షేమానికి డైరీ చేపడుతున్న పథకాలు వివరించారు. డైరీ రైతు కుటుంబాలకు కల్యాణ లక్ష్మి కానుకగా రూ. 10,116, ప్రమాదవశాత్తు మరణించిన పక్షంలో రూ. 40,000, పాడి పశువు మృతి చెందినప్పుడు ప్రత్యేక సహాయం అందిస్తామని తెలిపారు.

# పోలీసుల చొరవతో నాడు భీమా చెల్లింపు

**- నేడు కుటుంబానికి భరోసా**

**సూర్య, ఎల్లారెడ్డిపేట**




గతంలో పోలీసు శాఖా తరపున ఆటో డ్రైవర్లకు కౌన్సెలింగ్ నిర్వహించి ఇన్సూరెన్స్ చేయించగా నేడు ఆ ఇన్సూరెన్స్ డబ్బులు బాధిత కుటుంబానికి భరోసాగా నిలిచింది. వివరాల్లోకి వెళితే ఎల్లారెడ్డిపేట మండల కేంద్రానికి చెందిన నాగుల తిరుపతి (41) అనే వ్యక్తి గత జూన్ నెలలో ప్యాసింజర్ ఆటోలో గొల్లపల్లి నుండి ఎల్లారెడ్డిపేటకు వస్తున్న క్రమంలో ఎల్లారెడ్డిపేట గ్రామ శివారులోని నాగుల తిరుపతి నడుపుతున్న ఆటో ప్రమాదవశాత్తు అదుపు తప్పి రోడ్డు పక్కన పడిపోగా తలకు బలమైన గాయాలై మరణించగా, ఎల్లారెడ్డి పేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు అయింది. అయితే గత సంవత్సరంలో మండలంలోని ఆటో డ్రైవర్లకు జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కౌన్సెలింగ్ నిర్వహించి రూ. 200 ఇన్సూరెన్స్ చేయించారు. దీంతో ఇన్సూరెన్స్ కు సంబంధించి రూ. లక్ష రూపాయలు రాగా శుక్రవారం నాగుల తిరుపతి కుటుంబ సభ్యులకు లక్ష రూపాయల చెక్కును ఎల్లారెడ్డిపేట సీఐ బి.శ్రీనివాస్ గౌడ్, ఎస్సై కే.రాహుల్ రెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా పోలీసుశాఖకు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సిఐ మాట్లాడుతూ వాహనాలు నడిపే ప్రతి ఒక్కరూ విధిగా డ్రైవింగ్ లైసెన్స్, హెల్మెట్ ,ఇన్సూరెన్స్ ఉండాలని సూచించారు.

# టిబి లేటెంట్ ఇన్ఫెక్షన్ ఇగ్రా రక్త నమూనా పరీక్షలు

**సూర్య, తంగళ్లపల్లి**



తంగళ్లపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ రజిత సూచన మేరకు, క్షయ వ్యాధిగ్రస్తుల కుటుంబ సభ్యులకు టీబీ లేటెంట్ ఇన్ఫెక్షన్ ఇగ్రా రక్త పరీక్షలు నిర్వహించారు.సుమారు పది మంది అనుమానితుల నుండి రక్తనామునలు తీసి టీ హబ్ కు పంపించారు.మండల వైద్యాధికారిణి డాక్టర్ స్నేహ మాట్లాడుతూ ప్రైవేట్ డయాగ్నోస్టిక్ సెంటర్లో అరుదుగా చేసే ఈ పరీక్ష, ఇప్పుడు ప్రభుత్వం ఆసుపత్రి లో నిర్వహించడం సంతోషంగా ఉందన్నారు.ఈ పరీక్ష ద్వారా ఇనాక్టివ్ టీబీ తెలుసుకోవడం ద్వారా ముందస్తు క్షయ వ్యాధి గురికాకుండా ప్రివెంట్ చేయవచ్చని ,ఇగ్ర పరీక్షల్లో పాజిటివ్ వచ్చినవారికి పూర్తిగా మూడు నెలలపాటు 12 దోసులు, వారం చొప్పున మందులు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ టిబి ల్యాబ్ సూపర్వైజర్ నాగరాజు, సూపర్వైజర్ ప్రమీల, హెల్త్ అసిస్టెంట్ సతీష్, ఏఎన్ఎం జ్యోతి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు

# జ్యోతిరావు పూలే దంపతుల విగ్రహాలను ఏర్పాటు చేయాలి

**- బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్**

**సూర్య, వేములవాడ**

వేములవాడ పట్టణంలో బహుజన సేన రాజన్న సిరిసిల్ల ఆర్గనైజేషన్ కార్యాలయం వద్ద మహాత్మ జ్యోతిరావు పూలే 135వ వర్ధంతి సందర్భంగా పూలే చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళి తెలిపారు. ఈ సందర్భంగా బహుజన సేన జిల్లా అధ్యక్షుడు జింక శ్రీధర్ మాట్లాడుతూ మహాత్మ జ్యోతిరావు పూలే భారతదేశం లోనే మొదటి సంఘ సంస్కర్తగా, అణగారిన వర్గాల ఆశాజ్యోతిగా, స్త్రీలకు చదువును అందించడం కోసం పూలే తన భార్యనే మొదటి మహిళ ఉపాధ్యాయురాలుగా తీర్చిదిద్దారని, సమాజంలో ఉన్న అసమానతలపై అలుపెరగని పోరాటం చేసిన మహోన్నతమైన వ్యక్తి పూలే అని కొనియాడారు. సత్యశోధక్ సమాజాన్ని స్థాపించి శూద్ర వర్గాలకు చదువులు అందించిన మహాత్మ జ్యోతిరావు పూలే దంపతులను నేటి యువత ఆదర్శంగా తీసుకోవాలని, వేములవాడ పట్టణంలో మహాత్మ జ్యోతిరావు పూలే దంపతుల స్ఫూర్తి అందించడం కోసం వారి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్యక్రమంలో బహుజన సేన వేములవాడ మండల అధ్యక్షుడు నేదూరి శ్రీకాంత్, మల్లారం హరీష్, నేదూరి రాజు, కట్కూరి నిఖిల్ తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన జిల్లా స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి




జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో నిర్వహించిన చెకుముకి సైన్స్ సంబరాలు-2025 జిల్లా స్థాయి పోటీలు శుక్రవారం పెద్దపల్లి జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాలలో విజయవంతంగా ముగిశాయి. ఈ సందర్భంగా ఎంఈఓ సురేందర్,మాజీ ఎంఈఓ డానియల్,జిల్లా చెకుముకి కన్వీనర్ లక్ష్మణ్ విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడారు. విద్యార్థులు కష్టపడి చదివి శాస్త్రీయ వైఖరిని అభివృద్ధి చేసుకోవాలని,మూఢనమ్మకాలు, డ్రగ్స్, బెట్టింగ్స్ వంటి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలని సురేందర్ హితవు పలికారు. శాస్త్రీయ దృక్పథంతోనే మంచి పౌరులుగా ఎదగడం,పురోగతి సాధ్యమవుతుందని డానియల్ స్పష్టం చేశారు. అలాగే శాస్త్రీయ జ్ఞానంతో పాటు విలువలతో కూడిన జీవన నైపుణ్యాలు అలవర్చుకోవాలని లక్ష్మణ్ సూచించారు. జిల్లాలోని 14 మండలాల నుండి మొత్తం 78 మంది విద్యార్థులు పాల్గొనగా, మంథని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల,మంథని జిహెచ్ఎస్ తెలుగు మీడియం, అంతర్గాం కేజీబీవీ రెసిడెన్షియల్,ప్రయివేటు పాఠశాలల నుండి సోక్రటిక్ హార్ట్ స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. ఈ ఏడాది రాష్ట్ర స్థాయి చెకుముకి సైన్స్ సంబరాలు డిసెంబర్ మూడో వారంలో కరీంనగర్ జిల్లాలో జరగనున్నాయని,జిల్లా విద్యార్థులు, ఉపాధ్యాయులు హాజరుకావాలని నిర్వాహకులు ఆహ్వానించారు. జిల్లా నలుమూలల నుండి పోటీలకు హాజరైన విద్యార్థులకు భోజన వసతిని ఏర్పాటు చేసిన దేవేందర్ సింగ్‌కు నిర్వాహకులు ఈ సందర్భంగా ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్.రత్నం,సైన్స్ ఉపాధ్యాయురాలు శ్రీలక్ష్మి,జేవీవీ సభ్యులు షకీల్,జై.శ్రీవిష్ణు,స్వామి,ఎండి.రహీం,కిషోర్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీస్తే సహించేది లేదు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి



బ్రాహ్మణుల మనోభావాలను దెబ్బతీసేలా ఎవరైనా వ్యవహరిస్తే ఉపేక్షించేది లేదని పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణ సంఘం అధ్యక్షులు వెంకట కిషన్ రావు,ప్రధాన కార్యదర్శి ప్రభాకర్ రావు, ఉపాధ్యక్షులు లక్ష్మణ్ రావు, మనోహర్ రావు లు అన్నారు. శుక్రవారం ఏర్పాటుచేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ బ్రాహ్మణ సమాజాన్ని అవమాన పరుస్తూ కుల విరోధాలను రెచ్చగొట్టే విధంగా అసభ్యకరమైన పాట పాడిన జీ.డి సారయ్యపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు. టీబిఎస్-ఎస్ఎస్ రాష్ట్ర సంఘం పిలుపుమేరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్ని పోలీస్ స్టేషన్లలో బ్రాహ్మణ సమాజాన్ని కించపరిచేలా వ్యవహరించిన సారయ్య పై ఫిర్యాదు చేసినట్లు వారు తెలిపారు. ప్రతి ఒక్కరు ఇతరుల మనోభావాలను గౌరవించాలని ముఖ్యంగా బహిరంగ వేదికలపై లేదా సామాజిక మాధ్యమాలలో మాట్లాడేటప్పుడు సున్నితత్వంతో వ్యవహరించాలని సూచించారు. యూట్యూబ్ నుండి బ్రాహ్మణ సమాజానికించపరిచేలా ఉన్న పాటలను తొలగించే విధంగా కృషి చేసినందుకు బ్రాహ్మణ సంఘం రాష్ట్ర చైర్మన్ వెన్నంపల్లి జగన్మోహన్ శర్మ, అధ్యక్షులు మోత్కూరి రాము, కోశాధికారి సముద్రాల విజయ సారథి లకు పెద్దపల్లి జిల్లా బ్రాహ్మణ సంఘం తరఫున కృతజ్ఞతలు తెలియజేశారు. ఇటువంటి సంఘటనలు పునరావృతం కాకుండా ఉండాలంటే, బాధ్యులైన వారిపై కఠినమైన సెక్షన్ల కింద కేసులు నమోదు చేయాలని వారు ప్రభుత్వాన్ని కోరారు.

## యాదవ చారిటబుల్ ట్రస్ట్ జాబ్ మేళాకు అనూహ్య స్పందన

- ఆశలు చిగురింప చేసిన జాబ్ మేళా భారీగా పాల్గొన్న అభ్యర్థులు

సూర్య పెద్దపల్లి ప్రతినిధి




జిల్లాలోని నిరుద్యోగ యువకులకు ఉపాధి అవకాశాలు కల్పించాలని లక్ష్యంతో యాదవ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించినట్లు యాదవ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్ అన్నారు. యాదవ చారిటబుల్ ట్రస్ట్ తొమ్మిదవ వార్షికోత్సవం సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలోని యాదవ భవన్‌లో నిర్వహించిన మెగా జాబ్ మేళాకు విశేష స్పందన లభించింది. తొలుత శ్రీకృష్ణుడికి జ్యోతి ప్రజ్వాలన చేసినంతరం, ట్రస్ట్ ప్రార్థన గీతం ఆలకించినంతరం జాబ్‌మేళాను ప్రారంభించారు. ఈ జాబ్‌మేళాలో 16కంపెనీలు పాల్గొనగా 893మంది నిరుద్యోగులు హాజరయ్యారు. ఇందులో 173మంది ఉద్యోగులు వివిధ ఉద్యోగాలకు ఎంపికయ్యారు. వీరికి ఇంటర్వ్యూలు నిర్వహించగా, వారిలో ప్రతిభ కనబరిచిన వారిని వివిధ ఉద్యగాలకు ఎంపిక చేశారు. ఎంపికైన వారిలో 19 మందికి ఆయా కంపెనీల ప్రతినిధులు నియామక ఉత్తర్వులు అందజేశారు. ఈకార్యక్రమంలో మదర్ థెరిస్సా కాలేజీ ప్రిన్సిపల్ శ్రీనివాస్, ట్రీనీటి ఇంజనీరింగ్ కాలేజీ డైరెక్టర్ వి.అశోక్, అఖిల భారత యాదవ మహాసభ వర్కింగ్ ప్రెసిడెంట్ రాజేందర్ యాదవ్, ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు ఓదెల యాదవ్, ట్రస్ట్ ఉపాధ్యక్షులు చిలారపు పర్వతాలు యాదవ్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,కో ఆర్డినేటర్స్ బైటెన్ సిల్స్ ఇన్స్టిట్యూట్ ఇంఛార్జీ నరేష్, కార్తీకేయ హెచ్ఆర్ సోల్యూషన్స్ మేనేజింగ్ డైరెక్టర్ కార్తీకేయ, తదితరులు పాల్గొన్నారు.

## గురుకులలో విద్యార్థులకు ఆరోగ్య పరీక్షలు...!

సూర్యఎల్లారెడ్డి



చలికాలం ప్రారంభంతో జలుబు, దగ్గు, ఫ్లూ వంటి సీజనల్ వ్యాధుల బెడద పెరుగుతున్న నేపథ్యంలో విద్యార్థులు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలని కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ ఠాకూర్ సూచించారు. శుక్రవారం మండల కేంద్రంలోని తెలంగాణ మైనారిటీ బాలుర గురుకుల పాఠశాలలో విద్యార్థులకు ప్రత్యేక వైద్య శిబిరం ఏర్పాటు చేసి ఆరోగ్య పరీక్షలు నిర్వహించారు. శిబిరంలో పలువురు విద్యార్థులకు అవసరమైన మందులు ఉచితంగా అందజేశారు. చలికాలంలో ప్రతిరోజూ స్నానం చేయడం, శుభ్రమైన దుస్తులు ధరిస్తూ అవి ఎండలో బాగా ఆరినవే వాడాలని సూచిస్తూ విద్యార్థులకు అవగాహన కల్పించారు. పాఠశాలలో వండిన మధ్యాహ్న భోజనాన్ని రుచి చూసిన ఠాకూర్, పరిశుభ్రతపై పాఠశాల సిబ్బంది తీసుకుంటున్న జాగ్రత్తలపై సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఇంచార్జ్ ప్రిన్సిపల్ బాలరాజు, సబ్ యూనిట్ ఆఫీసర్ గోవింద్ రెడ్డి, హెచ్ఈఓ జనార్దన్ రెడ్డి, ఏఎన్ఎం ఇందిరా, సంయుక్త, ఆశావర్కర్ లావణ్య, ఉపాధ్యాయులు మంజూర్ ఖాన్, ప్రవీణ్ కుమార్, ఖాజా, దత్తాత్రేయ, శివ ప్రసాద్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమ మద్యం పట్టివేత

సూర్య మాక్లూర్



మండల పరిధిలోని వేణుకిషన్ నగర్ వద్దగల కిరాణా దుకాణంలో అక్రమంగా మద్యం విక్రయం జరవడంతో మాక్లూర్ ఎస్ఐ రాజశేఖర్ పోలీస్ సిబ్బందితో దాడి చేయగా 6 లీటర్లు 480 ఎమ్ఎల్ మద్యం సీజ్ చేసి దుకాణ యజమాని కాలేవర్ గంగాప్రసాద్‌పై కేసు నమోదు చేయడం జరిగిందని ఎస్ఐ రాజశేఖర్ తెలిపారు.

## షీ టీం ఆధ్వర్యంలో బాలికలకు అవగాహన కార్యక్రమం..!

- బాలికల రక్షణ కొరకే షీ టీం పనిచేస్తుంది - శ్రీశైలం, సుప్రజ

సూర్య ఎల్లారెడ్డి




ఎల్లారెడ్డి మండలంలోని అడవి లింగాల గ్రామంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో బుధవారం షీ టీం బృందం ఆధ్వర్యంలో విద్యార్థిని విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. ఈ అవగాహన కార్యక్రమంలో షీ టీం బృంద సభ్యురాలు సుప్రజ, శ్రీశైలం మాట్లాడారు బాలికల రక్షణే ధ్యేయంగా పనిచేస్తున్న 'షీ టీం. ఈవ్ టీజింగ్, సైబర్ నేరాలు, బాల్య వివాహాలు వంటి అంశాలపై వారికి పూర్తి వివరాలు తెలిపారు. విద్యార్థినులకు, మహిళలకు సంబంధించి ఏవైనా ఇబ్బందులు,ఏదైనా సమస్యలు తలెత్తితే 8712686094 కు లేదా సైబర్ క్రైమ్ టోల్ ఫ్రీ నెంబర్19 30 కు ఫోన్ చేసి సమాచారం అందించాలని తెలియజేశారు ఈ కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాల ఉపాధ్యాయులు, ఉపాధ్యాయినిలు,విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

## కర్ణాటక ప్రాంతానికి చేరుకున్న ఎల్లారెడ్డి అయ్యప్ప స్వాములు

సూర్యఎల్లారెడ్డి

శబరిమల మహాపాదయాత్ర ఈనెల 3 న ఎల్లారెడ్డి అయ్యప్ప ఆలయం నుండి బయలుదేరిన గురు వినయ్ గురుస్వామి, వసంత్ గురుస్వామి ఆధ్వర్యంలో శుక్రవారం తెలంగాణ ఆంధ్ర కర్ణాటక దాటుకొని తమిళనాడు లోనికి చేరుకున్నట్లు తెలిపారు అయ్యప్ప స్వాములు భూపాల్ గురు స్వామి 6వ పాదయాత్ర ప్రవీణ్ గురు స్వామి 3వ పాదయాత్ర 14-12-2025 అఖిలాండకోటి బ్రహ్మాండ నాయక అయ్యప్ప స్వామి దర్శనం తర్వాత తిరిగి వస్తామని తెలిపారు.

## పెద్దపల్లి మండలంలో నామినేషన్ వేసే కేంద్రాలు

సూర్య - పెద్దపల్లి రూరల్

పెద్దపెల్లి మండలంలోని గ్రామపంచాయతీలో సర్పంచ్‌గా పోటీ చేసే అభ్యర్థులు నామినేషన్లు సమర్పించే కేంద్రాలు గ్రామాల వారిగా అప్పన్నపేట గ్రామపంచాయతీ భవనంలో అప్పన్నపేట అభ్యర్థులు,భోజన్నపేట, చీకురాయి గ్రామాల అభ్యర్థులు చీకురాయి రైతు వేదికలో,బొంపల్లి కనగర్తి, కాపులపల్లి గ్రామాలకు చెందిన అభ్య ర్థులు రాంపల్లి గ్రామపంచాయతీ భవనంలో, గౌరెడ్డి పేట,హనుమంతుని పేట, ముత్తారం గ్రామాలకు చెందిన అభ్యర్థులు ముత్తారం గ్రామపంచాయతీ భవనంలో, కొత్తపల్లి మూలసాల గ్రామాలకు చెందిన అభ్యర్థులు కొత్తపల్లి రైతు వేదికలో, మారే డుగొండ, గుర్రంపల్లి, రాం పల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాంపల్లి రైతు వేదికలో,పెద్దకల్వల, పెద్దబొంకూరు,నిమ్మనపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు పెద్ద కలు వల గ్రామ పంచాయతీ భవనంలో,రాఘవపూర్,అందుగులపల్లె గ్రామాలకు చెందిన అభ్యర్థులు రాఘవపూర్ రైతు వేదికలో, రాగినేడు, కుర్మపల్లి,బ్రాహ్మణపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు బ్రాహ్మణపల్లి రైతు వేదికలో,సబితం రంగాపూర్,దేవునిపల్లి గ్రామాలకు చెందిన అభ్యర్థులు రంగాపూర్ గ్రామపంచాయతీ భవనంలో, తురకల మద్దికుంట, నిట్టూరు గ్రామాలకు చెందిన అభ్యర్థులు తురకల మద్దికుంట గ్రామపంచాయతీ భవనంలో నామినేషన్లు వేసేందుకు కేంద్రాలుగా కేటాయించారు.

## విశ్రాంతిభవనాన్ని ప్రారంభించిన జిఎం లలిత్ కుమార్

సూర్య-గోదావరిఖని




ఇక్కడి సింగరేణి రామగుండం ఏరియా-1 సివిల్ డిపార్ట్‌మెంట్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన విశ్రాంతి భవనాన్ని శుక్రవారం ఏరియా జనరల్ మేనేజర్ డి.లలిత్ కుమార్ ప్రారంభించారు. ముందుగా ప్రత్యేక పూజ కార్యక్రమం అనంతరం శిలాఫలకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ గత కొన్ని సంవత్సరాల నుండి ఇక్కడి సివిల్ డిపార్ట్‌మెంట్‌లో ఎందరో అధికారులు, కాంట్రాక్టర్లు వివిధ పనుల నిమిత్తం వచ్చే పోయే వారికి ఈ విశ్రాంతి భవనం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు. అందరి అభ్యర్థన మేరకు రూ.3.70 లక్షలతో నిర్మించి నూతన భవనాన్ని ప్రారంభించుకోవడం జరిగిందని తెలిపారు. ఇంకా ఈ కార్యక్రమంలో ఎస్ఓటు జిఎం చంద్ర శేఖర్, డిజిఎం సివిల్ వరప్రసాద్, అధికారులు నాగేశ్వర్ రావు, రవీందర్ రెడ్డి, వసంత్ కుమార్, హన్మంత రావుతో పాటు సివిల్ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే

- మంథనిలో ఘనంగా పూలే వర్ధంతి వేడుకలు

సూర్య మంథని



అంటరానితనం,కుల వ్యవస్థ నిర్మూలనతో పాటు మహిళోద్ధరణకు కృషి చేసిన మహనీయుడు జ్యోతిరావు పూలే అని కాంగ్రెస్ నాయకులు అన్నారు. మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ ఆధ్వర్యంలో శుక్రవారం మంథనిలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో కాంగ్రెస్ నాయకులు జ్యోతిరావు పూలే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించినారు. ఈ సందర్భంగా మంథని సింగిల్ విండో చైర్మన్ కొత్త శ్రీనివాస్, ఏఎంసీ చైర్మన్ కుడుదుల వెంకన్న, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అయిలి ప్రసాద్ మాట్లాడుతూ, దిగువ కులాల ప్రజలకు సమాన హక్కులు పొందడానికి సత్యశోధక్ సమాజ్ ను ఏర్పాటు చేసి అన్ని మతాలు, కులాల ప్రజలను చేర్చుకొని సామాజిక సంస్కరణ ఉద్యమంలో పూలే ఒక ముఖ్యమైన వ్యక్తిగా పరిగణించబడ్డారని అన్నారు. ఈ కార్యక్రమంలో యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు సాదుల శ్రీకాంత్, కాంగ్రెస్ నాయకులు మంథని సత్యనారాయణ,పేరవేన లింగయ్య, ఊదరి శంకర్, ఆరెల్లి కిరణ్ గౌడ్,చంద్రు రాజమల్లు, దొరగొర్ల శ్రీనివాస్, ఎరుకల ప్రవీణ్,కొత్త శ్రీనివాస్, మంథని శ్రీనివాస్, బాలాజీ, మబ్బు తిరుపతి, భూపిడి రంజిత్, ఎరుకల రమేష్ బాబు, ఇల్లుటం రమేష్, పసుల ప్రసాద్, తాళ్ల సత్యనారాయణ, ఫయిమ్, గణేష్ పాల్గొన్నారు.

## మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి...

సూర్య గొల్లపల్లి



వెలివాడలకు అక్షర దారులు వేసిన క్రాంతిదర్శి, సామాజిక విముక్తి దేశంలో నిజమైన మహాత్ముడు, సామాజిక విప్లవ కారుడు మహాత్మా జ్యోతిబాపూలే వర్ధంతి సందర్భంగా శుక్రవారం రోజున జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండల కేంద్రములో ముదిరాజ్ సంఘం అధ్యక్షులు కోమళ్ల జలంధర్ ఆధ్వర్యంలో జ్యోతిబాపూలే విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో కప్ప కొమురయ్య, తాడూరి సత్యం, బలభక్తుల కిషన్, దేవరకొండ శ్యామ్, రజక సంగం అధ్యక్షులు కలకోట సత్యం, సంగేమ్ కళ్యాణ్, ఆవుల ప్రవీణ్,జక్కుల శ్రీనివాస్, గంగాధర మధుసూదన్ , జావీద్, సాతల తిరుపతి, ముదిరాజ్ సంఘ సభ్యులు ఐతరవేని వెంకటేష్, ఐతరవేని మధు, బొంద్ల నర్సయ్య, బొంద్ల కిరణ్, బొంద్ల తిరుపతి, బొంద్ల రాజయ్య, బోయపోతూ రాజేశం, తదితరులు పాల్గొన్నారు.